



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
01 డిసెంబర్, 2022

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 6 వెల 4/-


## బీఎల్ సంతోష్‌కు అంతా తెలుసు!

ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో
బీఎల్ సంతోష్ పక్కాగా ఫిక్స్?

ఆయన ఇంట్లో అక్టోబరులో
సమావేశం.. ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లోనూ

ప్రొ. కోదండరాం, దామోదర్
రాజనర్సింహతో సింహయాజి భేటీలు

పూర్తి ఆధారాలను కోర్టుకు
సమర్పించిన ప్రత్యేక దర్యాప్తు బృందం



2లో



2లో

## లైగర్ సినిమాకు మీ పారితోషికం ఎంత?

మైక్‌టైసన్‌కు ఎంతిచ్చారు?.. ఇతరులకు చెల్లింపుల సంగతేంటి?
విజయ్ దేవరకొండకు ఈడీ ప్రశ్నలు.. టైసన్‌కూ నోటీసులిచ్చే చాన్స్?
అన్ని ప్రశ్నలకు జవాబు ఇచ్చా: విజయ్

## వైఎస్సార్ పేరును షర్మిల చెడగొడుతున్నరు

మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్



2లో



2లో

మెట్రో రైలు రెండో దశ
శంకుస్థాపనపై మంత్రి కేటీఆర్ సమీక్ష

# 100 కోట్ల ముడుపుల్లో కవిత పాత్ర?

## ఢిల్లీ లిక్కర్ స్కామ్

- కవిత, ఎంపీ మాగుంట, శరత్‌రెడ్డిల నియంత్రణలో ఉన్న సౌత్‌గ్రూప్ నుంచి ఆప్ నేతలకు చెల్లింపులు
- ఈ స్కామ్‌లో వేర్వేరు ఫోన్లను వాడిన కవిత.. కేజ్రీవాల్ పీఏ కూడా ఫోన్లు మార్చారు
- ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా సహా నిందితులంతా ఫోన్లను ధ్వంసం చేశారు
- ధ్వంసం చేసిన మొబైల్స్ విలువే 1.30 కోట్లు!.. శరత్‌కే సింహభాగం రిటైల్ జోన్లు
- అమిత్ అరోరా అరెస్టు.. రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన ఈడీ..
- అమిత్‌కు వారం రోజుల కస్టడీ



న్యూఢిల్లీ, నవంబరు 30: ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాత్ర ఉన్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) స్పష్టం చేసింది. ఇంతకాలం ఈ కేసులో కవిత పాత్ర ఉందంటూ మీడియాకు లీకులు ఇవ్వడం వరకే పరిమితమైన ఈడీ వర్గాలు.. మొదటి సారి సీబీఐ ప్రత్యేక కోర్టుకు సమర్పించిన ఓ రిమాండ్ రిపోర్ట్‌లో కవిత రోల్ ఏమిటి? ఆమెతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఏం చేశారు? ఆప్ నేతలకు రూ. 100 కోట్ల ముడుపులను ఎవరు ఇచ్చారు? ఎలా లబ్ధి పొందారు? అనే విషయాలను కోర్టుకు వివరించారు. అంతేకాదు.. ఇంతకు ముందు సమర్పించిన చార్జిషీట్‌లో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు లేకపోవడం, కవిత పాత్రను ప్రస్తావించకపోవడంతో కేసు మొత్తం మద్యం వ్యాపారులకే పరిమితమైందనే సందేశం వెలువడ్డా.. తాజా రిమాండ్ రిపోర్టులో మనీశ్ ఈ కుంభకోణానికి సంబంధించిన డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేశారని ఈడీ పేర్కొంది. కవితతోపాటు శరత్ చంద్రారెడ్డి, మాగుంట, మనీశ్‌సిసోడియా.. ఇలా మొత్తం 38 మంది సుమారు 170 ఫోన్లను మార్చారని.. ఆ తర్వాత ఆ ఫోన్లను ధ్వంసం చేశారని, అలా ధ్వంసం చేసిన డివైజ్‌ల విలువ రూ.1.30 కోట్లు ఉంటుందని ఈడీ స్పష్టం చేసింది. ఈ కేసులో మద్యం వ్యాపారి, మనీశ్‌సిసోడియా కుడిభుజంగా చెప్పే అమిత్ అరోరాను ఈడీ బుధవారం అరెస్టు చేసి, సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ ఎదుట హాజరుపరిచింది. ఈ సందర్భంగా కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఏమిటి? ముడుపులు ఎవరెవరి

- మిగతా 2వ పేజీలో


ఢిల్లీ ప్రభుత్వానికి నష్టం కలిగే విధంగా.. అక్రమంగా ఆర్జించేలా ఆప్ నేతలు లిక్కర్ పాలసీని రూపొందించారు. అందులో భాగంగానే సౌత్‌గ్రూప్ కంపెనీ నుంచి ఆప్ నేతలకు కనీసం రూ.100 కోట్ల ముడుపులు అందాయి. ఈ కంపెనీని నియంత్రిస్తున్న వారిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, శరత్, మాగుంట, మరికొందరు ఉన్నారు. మనీలాండరింగ్ కోణంలో మేము చేసిన దర్యాప్తులో ఈ విషయాలు నిర్ధారణ అయ్యాయి.

- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్



## భారత్‌పై డ్రాగన్ యుద్ధ నౌకల గురి

న్యూఢిల్లీ, బీజింగ్, నవంబరు 30: భారత్‌ను లక్ష్యంగా చేసుకొని చైనా తొలిసారిగా విదేశాల్లో సైనిక స్థావరాలను ఏర్పాటు చేస్తోంది. హిందూ మహా సముద్రంలో భారీ యుద్ధ నౌకలు, విమాన వాహక నౌకలు, జలాంతర్గాములు మోహరించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం ఆఫ్రికా ఖండంలోని జిబౌటి దేశంలో ప్రప్రథమ విదేశీ స్థావరాన్ని ఏర్పాటు చేస్తోంది. ఉపగ్రహాలతో పరిశీలించిన అనంతరం ఈ విషయాన్ని అమెరికా రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇథియోపియా, సోమాలియా దేశాల సరిహద్దులుగా గలజిబౌటి దేశాన్ని 'ఆఫ్రికా కొమ్ము'గా వ్యవహరిస్తుంటారు. అక్కడ చైనా సైనిక స్థావరాన్ని ఏర్పాటుకు 14 ఏళ్ల క్రితమే ప్రయత్నాలు ప్రారంభించింది. అప్పటి నుంచి ఒక్కొక్కటిగా ఆయుధాలను తరలిస్తోంది. ఇవన్నీ భారత్‌పై గురిపెట్టడానికేనని అమెరికా అంచనా వేస్తోంది.హిందూ మహాసముద్రంలో చైనా చొరబాట్లు అసాధారణమేమీ కాదని భారత నౌకా సేన వ్యాఖ్యానించింది. ఆ దేశ కార్యకలాపాలపై నిఘాపెట్టినట్టు కోచిలోని సదరన్ నేవల్ కమాండ్ అధిపతి వైస్ అడ్మిరల్ ఎం.ఎ.హంపిహోలి చెప్పారు. చైనా నిఘా నౌక హిం దూ మహాసముద్రంలో తిరుగుతోందని, శ్రీలంక తీరానికి చేరుకుందన్న సమాచారంపై వివరణ ఇచ్చారు. వాస్తవాధీన రేఖకు సమీపంలో భారత్-అమెరికాలు సంయుక్తంగా చేపడుతున్న సైనిక విన్యాసాలపై చైనా అభ్యంతరం తెలిపింది. ఇది భారత్-చైనాల మధ్య కుదిరిన ఒప్పంద స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించింది. ఉత్తరాఖండ్‌లోని ఔల్‌లో ఉభయ దేశాలు 'యు?ధ్ అభ్యాస్' పేరుతో సైనిక విన్యాసాలు చేస్తున్నాయి. సరిహద్దుకు సమీపంలో విన్యాసాలు చేయడం 1993, 1996ల్లో కుదిరిన ఒప్పందాల స్ఫూర్తికి విరుద్ధమని చైనా విదేశాంగ అధికార ప్రతినిధి ఝావో లిజియన్ వ్యాఖ్యానించారు. కాగా, భారత్‌తో తమ బంధం మధ్యలోకి రావద్దంటూ చైనా అమెరికాను హెచ్చరించింది. సరిహద్దు ఉద్రిక్తతల దృష్ట్యా అమెరికాతో భారత్ సన్నిహితంగా మెలగకూడదని చైనా భావిస్తోంది.



## ఫాంహౌస్ కేసు: హైకోర్టులో 'సిట్' కౌంటర్

మొయినాబాద్ ఫాం హౌస్ కేసుకు సంబంధించిన అన్ని పిటిషన్లపై సిట్ అధికారులు హైకోర్టులో కౌంటర్ సమర్పించారు. సిట్ సమర్పించిన కౌంటర్ లో పలు కీలక అంశాలు ఉన్నాయి. ఇందులో అడ్వకేట్ ప్రతాప్ గౌడ్ గురించి కూడా ప్రస్తావన ఉంది. ఇప్పటి వరకు కేసుకు సంబంధించిన నిందితుల జాబితాలో ప్రతాప్ లేడన్న సిట్ అధికారులు.. కౌంటర్ లో మాత్రం ఆయన పేరును చేర్చడం గమనార్హం. సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేయాల్సిన అవసరం ఉందని సిట్ పేర్కొంది. అనుమానితులకు కింద నోటీసులు జారీ చేసి విచారణ చేస్తున్నామని స్పష్టం చేసింది. ఆడియో టేప్ వ్యవహారంలో వెలుగులోకి వచ్చిన వ్యక్తులపై దర్యాప్తు చేయాల్సి ఉందని తెలిపింది. నోటీసులు అందుకున్న వారి జాబితాను కౌంటర్ లో సిట్ అధికారులు ప్రస్తావించారు . నిందితులు నంద కుమార్, రామచంద్ర భారతి, సింహయాజిల మధ్య జరిగిన సంభాషణ ఆధారాలను కౌంటర్ లో పేర్కొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ వాట్సాప్ చాటింగ్ వివరాలను కూడా సమర్పించారు. ముగ్గురి కాల్ డేటా వివరాలను సైతం కౌంటర్ లో పొందుపరిచారు.



## సంగిశెట్టి చంద్రమౌళికి ఘన నివాళులు

రంగారెడ్డి వార్త మిర్రర్ : వార్త మిర్రర్ రంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ సంగిశెట్టి ధనుంజయ్ తండ్రి సంగిశెట్టి చంద్రమౌళి 11వ వర్ధంతి కార్యక్రమానికి వార్త మిర్రర్ యాదాద్రి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, వార్త మిర్రర్ రంగారెడ్డి రిపోర్టర్ ఏలే భాస్కర్, నేచర్ నివాస్ డెవలపర్స్ నర్సింగ్ సాగర్, ఈ కార్యక్రమంలో పాల్గొని సంగిశెట్టి చంద్రమౌళి కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

## చెల్లని రూపాయికి గీతలెక్కువ
# కేసీఆర్ నోటికి వాతలెక్కువ

మిషన్ భగీరథ
నీళ్లు కూడా
రావడం లేదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు
బండి సంజయ్

కేసీఆర్... అసెంబ్లీలో చెంపలేసుకో అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. చెల్లని రూపాయికి గీతలెక్కువ, కేసీఆర్ నోటికి వాతలెక్కువ, కోతలెక్కువ అని కామెంట్ చేశారు. ముఖ్యమంత్రి పదవి కోసం కేసీఆర్ కుటుంబసభ్యులు కొట్లాడుతున్నరు తప్ప మన రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రం ఆలోచిస్తలేరన్నారు. ఇక్కడ రోడ్లు లేవని, మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదని ఆరోపించారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా మిషన్ భగీరథ నీళ్లిస్తనన్న ముఖ్యమంత్రి.. ఇక్కడ ఆదిలాబాద్ నియోజకవర్గంలోని మాగావ్ గ్రామంలో మాత్రం నీళ్లు రాలేదన్నారు. అవసరమైతే ఇక్కడికొచ్చి చూడు కేసీఆర్ అని సవాల్ విసిరారు. రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయని, డబుల్ బెడ్రూంలు కూడా రాలేదని ఆరోపించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలేనని విమర్శించారు. మోడీ గారు ప్రధాని ఆవాస్ యోజన కింద తెలంగాణ రాష్ట్రానికి దాదాపు రూ.4వేల కోట్లు ఇచ్చారని బండి సంజయ్ చెప్పారు. దాన్ని కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్ల పేరు చెప్పి కోతలు కోస్తున్నారన్నారు. జాగున్నోళ్లకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తనన్న కేసీఆర్.. ఇప్పటివరకు ఎవరికి ఇచ్చాడో, ఎక్కడ ఇచ్చాడో తెలియదని ఎద్దేవా చేశారు.



# అంబ భవాని, కంబాలపల్లి, పొగిళ్ళ లిఫ్టులతో నేరడుగొమ్ము, చందంపేట మండలాలు సస్యశ్యామలం



**తెలంగాణ రాష్ట్రం 70ఏండ్లలో సాధించాల్సిన అభివృద్ధిని కేవలం ఎనిమిదేండ్లలో సాధించాం**

**కోట్లాది రూపాయలతో గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి**

**నేరడుగొమ్ము మండలం కచరాజుపల్లి,బుగ్గ తండా గ్రామాలలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**" ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా నేరడుగొమ్ము మండలం కచరాజుపల్లి,బుగ్గ తండా గ్రామాలలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే,రవీంద్ర కుమార్**

నేరేడు గోమ్ము నవంబర్ 30 వార్త మిర్రర్ : అంబ భవాని, కంబాలపల్లి, పొగిళ్ళ లిఫ్టులతో నేరడుగొమ్ము, చందంపేట మండలాలు సస్యశ్యామలం అని దేవరకొండ శాసన సభ్యులు, నల్గొండ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు" కార్యక్రమం భాగంగా నేరడుగొమ్ము మండలం కచరాజుపల్లి గ్రామంలో రూ. 20లక్షల,బుగ్గ తండాలో రూ. 20లక్షల పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని ఆయన తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా అని ఆయన అన్నారు.ప్రతీ నెల పల్లె ప్రగతి కింద నిధులను మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ వచ్చాక ఆసరా పెన్షన్లు,నిరంతర ఉచిత కరెంటు, ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సాయం చేసుకుంటున్నామంటూ.. ఏ పైరవీ చేయకుండానే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితోనే ఆడపిల్ల పెళ్లి చేసుకుంటున్నారని ప్రభుత్వ సంక్షేమం అని ఆయన వివరించారు.తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నది అని ఆయన పేర్కొన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్,జడ్పీటీసీ కేతవత్ బాలు,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య,వైస్ ఎంపీపీ అరేకంటి రాములు,ఎంపీటీసీ వంకునవత్ బిక్కు నాయక్,సర్పంచ్ వంకునవత్ నాగు నాయక్,వాడిత్య బాలు,పల్స వెంకటయ్య,కేతవత్ రవీందర్,బైరెడ్డి కొండల్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,తరుణ్,%ాఖ%.బషీర్,దూడ బావోజి,అంజి,చెన్న నాయక్,రాజు,మకట్ లాల్,సరియా,మోహన్,పంచాయతీ రాజ్ ఏఈ రాజు,లాలూ,తదితరులు పాల్గొన్నారు....

# పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి

**ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు ::::**

**ప్రతీ కార్యకర్త కుటుంబాన్నికి ప్రభుత్వం అండగా ఉంటుంది :::**

**దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



నేరడుగొమ్ము నవంబర్ 30 వార్త మిర్రర్ : పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం నేరడుగొమ్ము మండలం కచరాజుపల్లి గ్రామానికి చెందిన 30మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో లక్ష 60వేల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ఆయన తెలిపారు.రైతులకు అండగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అని ఆయన అన్నారు.సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు.ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో టీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు. దశాబ్దాల భూవివాధాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నదని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని అన్నారు.టీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్,జడ్పీటీసీ కేతవత్ బాలు,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య,వైస్ ఎంపీపీ అరేకంటి రాములు,ఎంపీటీసీ వంకునవత్ బిక్కు నాయక్,సర్పంచ్ వంకునవత్ నాగు నాయక్,వాడిత్య బాలు,పల్స వెంకటయ్య,కేతవత్ రవీందర్,బైరెడ్డి కొండల్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,తరుణ్,%ాఖ%.బషీర్,దూడ బావోజి,చెన్న నాయక్,రాజు,మకట్ లాల్,సరియా,మోహన్,పంచాయతీ రాజ్ ఏఈ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# కమలం వదిలిన బాణం





హైదరాబాద్, మహబూబ్‌నగర్, ఉట్నూర్, నర్సంపేట, నవంబరు 30: వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిలపై మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు సహా టీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆమె కమలం కోవర్టు అని, ఆ పార్టీ మాటలను పలికే చిలకమ్మ అని.. మొన్నటి దాకా పులివెందులలో ఓటున్న ఆమె, ఇప్పుడు తెలంగాణ రూటు పట్టారని ఒకరు.. తెలంగాణతో ఏం సంబంధం లేకున్నా ఆమె పాదయాత్ర చేస్తున్నారని, మహిళ అయినంత మాత్రాన ఇష్టానుసారంగా మాట్లాడితే సహిస్తారా? అని మరొకరు.. మంత్రులను పట్టుకొని వాడూ, వీడూ అని సంబోధిస్తావా? అని ఇంకొకరు.. తెలంగాణలో పోటీ చేస్తే ఆమెకు కేఏ పాల్ కన్నా తక్కువ ఓట్లు వస్తాయని ఎద్దేవా చేస్తూ నోరు అదుపులో పెట్టుకోవాలి.. లేదంటే ఊరుకోం అని మరొకరు షర్మిలను ఘాటుగా హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్విటర్ వేదికగా షర్మిలపై విమర్శలు చేయగా ఇతర నేతలు మీడియా ముఖంగా ఆమెను హెచ్చరించారు. ఈ క్రమంలో కల్వకుంట్ల కవితకు, షర్మిలకు మధ్య బుధవారం ట్విటర్ వార్ నడిచింది!! కమలం పార్టీ వదిలిన బాణం షర్మిల అని, ఆమె అరెస్టుపై ఆ పార్టీ నేతల ప్రతిస్పందనలే ఇందుకు నిదర్శనం అని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ట్విటర్ వేదికగా షర్మిలకు మద్దతు పలకడాన్ని పేర్కొంటూ బుధవారం ఆమె ట్వీట్ చేశారు. "తాము వదిలిన బాణం తానా అంటే తందానా అంటున్న తామర పువ్వులు" అనే శీర్షికను జోడిస్తూ ఆమె వ్యంగ్యంగా స్పందించారు. దీనికి షర్మిల తన ట్విటర్ ఖాతాలో కవితపై విమర్శలు చేశారు. దానిపైనా కవిత ఘాటుగా స్పందించి మరో ట్వీట్ చేశారు. "అమ్మా.. కమల బాణం.. ఇది మా తెలంగాణ. పాలు ఏవో నీళ్లేవో తెలిసిన చైతన్య ప్రజాగణం! మీకు నిన్నటి దాకా పులివెందులలో ఓటు.. నేడు తెలంగాణ రూటు. మీరు కమలం కోవర్టు ఆరెంజ్ ప్యారెట్టు. మీలాగా పొలిటికల్ టూరిస్టును కాను. రాజ్యం వచ్చాక నేను రాలేదు. ఉద్యమంలో నుంచి పుట్టిన మట్టి కవితను"ను అని వ్యాఖ్యానించారు. కాగా తెలంగాణలో ఏదో ఒక అలజడి సృష్టించాలని, ఇక్కడివారితో దాడి చేయించుకొని తద్వారా అల్లకల్లోలం సృష్టించడమే షర్మిల లక్ష్యం తప్ప ఆమెకి వేరే ఆలోచనే లేదని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో మంత్రి వి.శ్రీనివాసగౌడ్ విమర్శించారు. తెలంగాణతో ఏమాత్రం సంబంధం లేకున్నా పాదయాత్రలు చేస్తూ ప్రజలను ఆమె అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. మహిళ అయినంత మాత్రాన ఇష్టానుసారంగా మాట్లాడితే సహిస్తారా? ప్రధాని మోదీపై కూడా ఇలాగే మాట్లాడితే బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఊరుకుంటారా? అని నిలదీశారు. షర్మిలకు బీజేపీ అంతర్గతంగా మద్దతిస్తోందని, ఇటీవల ఆమె ఢిల్లీలో బీజేపీ నేతలతో భేటీ అయ్యారని జనం అనుకుంటున్నారని ఆరోపించారు. ఆమె సీఎం కేసీఆర్ అంతటి వ్యక్తిపైనే తీవ్ర పదజాలం ఉపయోగించారని.. కేసీఆర్‌ను ఉద్దేశించి షర్మిల మాట్లాడే విధానం పద్ధతేనా? అని ప్రశ్నించారు. సీఎంను పట్టుకొని షర్మిల ఏం మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. మొగోడివా? మొగతనముందా? అని ఆమె మాట్లాడటం ఏ పద్ధతి? అని ప్రశ్నించారు. ఆమె మంత్రులను పట్టుకొని.. వాడు, వీడు అని సంబోధిస్తున్నారని, మంత్రి నిరంజన్‌రెడ్డిని చెప్పుతో కొడతానన్నారని గుర్తు చేశారు. షర్మిలపై మంత్రి.. తెలంగాణ సంప్రదాయంలో ఉపయోగించే పదాలే ఉపయోగించినా, ఆమె అభ్యంతరపెడితే ఉపసంహరించు కోవడంతో పాటు, క్షమాపణ కూడా చెప్పారని తెలిపారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని పట్టుకొని మగాడివేనా ఆని కామెంట్ చేయడం ఏం పద్ధతి అని,, ఆయన నియోజకవర్గంలోకి వెళ్లి, వాళ్ల ఎమ్మెల్యేను మగాడివేనా అంటే అక్కడి ప్రజలకు కోపం రాదా? అని ప్రశ్నించారు. ఆంధ్రలోకి వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డిని ఇలాగే అంటే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. షర్మిల మాటలు విని మహిళలంతా సిగ్గుపడుతున్నారని ఎంపీ మాలోతు కవిత, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సహా రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలపై నోటికొచ్చినట్లు ఆమె మాట్లాడుతున్నా సాటి మహిళే కదా అని ఇంతకాలం ఆగాం అని, ఇకపై ఊరుకోబోం అని వారు హెచ్చరించారు. బుధవారం టీఆర్ఎసఎల్పీలో మాలోతు కవిత, సునీత మీడియాతో మాట్లాడారు. తెలంగాణను అఫ్ఘానిస్థాన్ అని అంటున్న షర్మిల ఇక్కడెందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. తండ్రి మాదిరిగా గౌరవించాల్సిన కేసీఆర్‌ను తాలిబాన్ అంటూ షర్మిల వ్యాఖ్యానించడం ఏమాత్రం సరికాదన్నారు. ఇకపై ఆమె చేపట్టే యాత్రలు, సభల్లో నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని.. లేదంటే ఆమెపై జనం చేసే దాడులకు తాము ఎంతమాత్రం బాధ్యులం కాదని హెచ్చరించారు. తెలంగాణలో పోటీ చేస్తే ఆమెకు కేఏ పాల్ కన్నా తక్కువ ఓట్లు వస్తాయని ఎద్దేవా చేశారు. తెలంగాణ సమాజాన్ని కించపరుస్తూ వి?ధ్వంసాలు సృష్టించేందుకే షర్మిల పాదయాత్ర చేస్తున్నారని వరంగల్ జిల్లా నర్సంపేటలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యేలపై షర్మిల నోరుపారేసుకుంటున్న షర్మిల పద్ధతి మార్చుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ హితవు పలికారు తెలంగాణ ఏర్పాటును వైఎస్ఆర్ సహా ఆయన కుటుంబం అంతా వ్యతిరేకించిందని ప్రభుత్వ విప్‌లు బాల్క సుమన్, ఎంఎస్ ప్రభాకర్, ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం ఆరోపించారు. షర్మిల మాట్లాడుతున్న భాష, ఆడబిడ్డలు మాట్లాడుతున్నట్లు ఉందా? అని ప్రశ్నించారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్..

# 100 కోట్ల ముడుపుల్లో కవిత పాత్ర

చేతులు మారాయి? అనే విషయాలను వెల్లడించింది. అమిత్ అరోరా ఈ కుంభకోణంలో కీలక పాత్ర పోషించినట్లు ఈడీ తెలిపింది. "అమిత్ అరోరా ఓ హోల్‌సేల్ లిక్కర్ వ్యాపారి నుంచి రూ.2.5 కోట్ల ముడుపులు సేకరించారు. వాటిని దినేశ్ అరోరా ద్వారా ఆప్ నేత విజయ్ నాయర్‌కు అందజేశారు. అమిత్ అరోరా విచారణలో కవిత, శరత్, మాగుంట పాత్ర బయటపడింది. దొడ్డిదారిన కార్టెల్‌లను ఏర్పాటు చేయడం.. 12 శాతం మేర అసాధారణ స్థాయిలో హోల్‌సేల్, 180 శాతం మేర రిటైల్ వ్యాపారులకు లాభాలు చేకూర్చడమే ఢిల్లీ మద్యం పాలసీ లక్ష్యం. హోల్‌సేలర్స్‌కు చెల్లించే 12% లాభాల్లో సగభాగాన్ని ఆప్ నాయకులకు ముడుపులు చెల్లించడానికే ఉపయోగించుకున్నారు" అని రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసింది. ఈ కుంభకోణంలో పెర్నాల్డ్ రికార్డ్ అనే అతిపెద్ద ఉత్పత్తిదారుకు దేశవ్యాప్తంగా 45 శాతం మార్కెట్ వాటా ఉందని, దాని డిస్ట్రిబ్యూషన్ వ్యాపారాన్ని ఇండో స్పిరిట్స్‌కు అప్పగించేలా ఆప్‌కు చెందిన విజయ్ నాయర్ ఒత్తిడి చేశారని పేర్కొంది. దినేశ్ అరోరా, అమిత్ అరోరాతో కలిసి విజయ్ నాయర్ ఎల్1 లైసెన్సులను వదులుకునేలా(సరెండర్) కొంత మంది హోల్‌సెల్లర్లను, తమకు నచ్చిన హోల్‌సెల్లర్లను ఎంచుకునేలా ఉత్పత్తిదారులను ఒత్తిడి చేశారని వివరించింది. తమ ఇష్టం వచ్చిన వ్యక్తులకు భారీ లాభాలు అందేలా చూశారని ఈడీ స్పష్టం చేసింది. ఫలితంగా ప్రభుత్వం 12 శాతం మేర ఆదాయం.. అంటే రూ.581కోట్ల మేర నష్టపోయినట్లు వెల్లడించింది. ఆప్ నేతల జేబులు నింపేందుకు, హోల్‌సెల్లర్లు లాభాలు ఆర్జించేందుకు సౌత్ గ్రూప్ చెల్లించిన ముడుపుల ను భర్తీ చేసేందుకు ఈ మొత్తాన్ని వాడుకున్నారని ఆరోపించింది.

### ఫోన్లు మార్చిన కవిత, మనీశ్

ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత, శరత్, ఢిల్లీ ఎక్సైజ్ మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా తదితరులు తమ సెల్‌ఫోన్లను తరచూ మార్చారని ఈడీ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. ఆ తర్వాత ఆ ఫోన్లలో కొన్నింటిని ధ్వంసం చేసినట్లు.. ఈ 170 ఫోన్ల విలువ రూ.1.30 కోట్ల దాకా ఉంటుందని వివరించింది. "అమిత్ అరోరా ఒక్కడే తన ఫోన్లను 11 సార్లు మార్చారు. కవిత 6209999999 నంబరున్న ఫోన్‌ను 2021 డిసెంబరు 25 నుంచి 2022 ఏప్రిల్ 4 వరకు ఆరు సార్లు మార్చారు. 8985699999 నంబరు ఉన్న ఫోన్‌ను 2021 సెప్టెంబరు 1 నుంచి 2022 ఆగస్టు 22 వరకు నాలుగు సార్లు మార్చారు. సూదిని సృజన్ రెడ్డి 9000008288 నంబరు గల ఫోన్‌ను మూడుసార్లు.. శరత్ తన ఫోన్‌ను 9సార్లు మార్చారు. అభిషేక్ 9524567789 నంబరు గల ఫోన్‌ను ఐదుసార్లు, ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబు 9849039635 నంబరుగల ఫోన్‌ను ఆరు సార్లు, ఆంధ్రప్రభ ఎండీ ముత్తా గౌతమ్ 9873900090 నంబరు కలిగిన ఫోన్‌ను ఐదుసార్లు మార్చారు. మనీశ్ సిసోడియా, ఢిల్లీ రవాణా మంత్రి కైలాష్ గెహ్లాత్, సమీర్ మహేంద్రుతోపాటు మొత్తం 36 మంది ఫోన్ల మార్చారు. వీరిలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పీఏ కూడా ఉన్నారు"అని వెల్లడించింది.

### అమిత్ అరోరాకు వారం రోజుల కస్టడీ

లిక్కర్ స్కామ్‌లో బుధవారం అరెస్టు చేసిన అమిత్ అరోరాది కీలక పాత్ర అని ఈడీ తన రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. మహాదేవ్ లిక్కర్ కంపెనీ తన లైసెన్సును సరెండర్ చేసేలా ఆయన ఒత్తిడి చేశాడని పేర్కొంది. ఈ కేసులో అమిత్ నుంచి మరింత సమాచారం రాబట్టాల్సి ఉందని.. రెండు వారాల కస్టడీకి అనుమతించాలని సీబీఐ ప్రత్యేక కోర్టును కోరగా.. న్యాయమూర్తి వారం రోజుల కస్టడీకి అనుమతించారు. కాగా..కుంభకోణంలో ఏడుగురు నిందితులను చేరుస్తూ సీబీఐ దాఖలు చేసిన చార్జిషీటును పరిశీలించే అంశంపై విచారణ ఈ నెల 15కి వాయిదా పడింది.

# క్యాన్సర్ గుర్తింపులోనూ లింగ వివక్ష



న్యూఢిల్లీ, నవంబరు 30: దేశంలో 19 ఏళ్లలోపు వయసున్నవారిలో అమ్మాయిల కన్నా ఎక్కువగా అబ్బాయిల్లోనే క్యాన్సర్ గుర్తిస్తున్నట్టు తాజా అధ్యయనంలో తేలింది. అమ్మాయిలు క్యాన్సర్ బారిన పడినా భారతీయ సమాజంలో లింగ వివక్ష కారణంగా వారిని కనీసం ఆస్పత్రి దాకా తీసుకెళ్లి వైద్యులకు చూపించకపోవడమే ఇందుకు కారణమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఢిల్లీ ఎయిమ్స్, చెన్నై అడయార్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ (వుమెన్స్ ఇండియన్ అసోసియేషన్) పరిశోధకులు దేశంలో మూడు ప్రధాన క్యాన్సర్ చికిత్సా కేంద్రాల నుంచి సేకరించిన 14 ఏళ్ల రికార్డులను పరిశీలించి, క్యాన్సర్ దయాగ్నోసిస్ (గుర్తింపు) అమ్మాయిల కన్నా అబ్బాయిల్లోనే ఎక్కువగా ఉన్నట్టు తెలిపారు. ఆ వివరాలను.. ఢిల్లీలో 'పాపులేషన్ బేస్డ్ క్యాన్సర్ రిజిస్ట్రీ ఆఫ్ ఇండియా', 'మద్రాస్ మెట్రోపాలిటన్ ట్యూమర్ రిజిస్ట్రీ'లోని వివరాలతో పోల్చిచూశారు. ఆయా రిజిస్ట్రీల్లో నమోదైన క్యాన్సర్ పేషెంట్లలో అబ్బాయిలే ఎక్కువ ఉండగా.. చికిత్స కోసం వచ్చేవారిలో అబ్బాయిల శాతం ఇంకా ఎక్కువగా ఉన్నట్టు తేలింది. అంటే.. అమ్మాయిలు క్యాన్సర్ బారిన పడినా ఆ విషయాన్ని ధ్రువీకరించుకోవడమే తక్కువగా ఉంది. ఒకవేళ పరీక్షల్లో వారికి క్యాన్సర్ అని తేలినా.. అబ్బాయి అయితేనే చికిత్స కోసం ఆస్పత్రుల దాకా వెళ్తున్నారు. అమ్మాయిలైతే కొంత ఉదాసీనంగా ఉంటున్నారని అర్థం. చికిత్స కోసం 100 కిలోమీటర్లు అంతకు మించి దూరం వెళ్తున్న బాధితుల్లో బాలికలు ఇంకా తక్కువగా ఉన్నట్టు పరిశోధకులు తెలిపారు. చికిత్స ఖర్చు పెరిగే కొద్దీ అమ్మాయిల విషయంలో వివక్ష ప్రస్ఫుటంగా కనిపిస్తున్నట్టు గుర్తించామన్నారు. ఢిల్లీలో గత పదిహేనేళ్లలో ఈ విషయంలో పరిస్థితి కాస్తంత మెరుగుపడుతోందని తెలిపారు. అలాగే.. దక్షిణభారతదేశంతో పోలిస్తే ఉత్తరాదిన, మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో.. క్యాన్సర్ బాధితులకు చికిత్స విషయంలో ఈ లింగ వివక్ష ఎక్కువగా ఉన్నట్టు అధ్యయనంలో వెల్లడైంది. క్యాన్సర్ పరీక్షల విషయంలోనే కాదు.. ఎంతమంది క్యాన్సర్ బాధితులు అత్యంత ఖరీదైన మూలకణ మార్పిడి చికిత్స చేయించుకుంటున్నారో అనే అంశాన్ని కూడా వైద్యులు పరిశీలించారు. అక్కడ కూడా లింగవివక్ష ఉన్న విషయం స్పష్టంగా బయటపడింది. అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలకే ఎక్కువగా ఈ చికిత్స చేయిస్తున్నట్టు అధ్యయనంలో వెల్లడైంది. ప్రజల్లో ఉన్న ఈ తరహా ఆలోచనాధోరణిని మార్చాల్సిన అవసరం.. లింగవివక్షకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని వైద్యనిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ అధ్యయన ఫలితాలు లాన్సెట్ జర్నల్ తాజా సంచికలో ప్రచురితమయ్యాయి.

# వైఎస్సార్ పేరును..

# షర్మిల చెడగొడుతున్నరు:మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, వెలుగు: దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి షర్మిల చెడ్డ పేరు తెస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల డిగ్రీ కాలేజీని మంత్రి ప్రారంభించారు. తర్వాత కౌకుంట్ల మండల కేంద్రానికి వెళ్లి తహసీల్ కార్యాలయాన్ని ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. "వైఎస్ షర్మిల ఎవరంటే.. అందరూ వైఎస్సార్ కూతురు అంటారు. ఆమె మాటలను చూసి, వైఎస్సార్ బిడ్డ ఇట్ల మాట్లాడుతుందేంటని అడుగుతున్నరు. ఎమ్మెల్యేలు, మంత్రులను చెప్పుతో కొడతానని, మొగోనివా అంటూ మాట్లాడుతున్నది. ఇలా మాట్లాడితే వైఎస్సార్‌కే చెడ్డ పేరు వస్తది. ఇలా మాట్లాడితే తెలంగాణలో నడవదు. ఇక్కడి ప్రజలు ఆత్మాభిమానంతో బతుకుతారని ఆమె కుటుంబ సభ్యులే షర్మిలకు చెప్పాలి"అని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ మహిళలు ఎవరూ షర్మిలలా మాట్లాడరని విమర్శించారు. కేసీఆర్‌పై ఇష్టమొచ్చినట్టు కామెంట్లు చేస్తే ప్రజలు సహిస్తారా అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పోతిరెడ్డిపాడు ద్వారా అక్రమంగా నీటిని తరలించిన అంశంపై మాత్రమే విమర్శలు చేశామని, వ్యక్తిగతంగా ఎప్పుడూ విమర్శించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఆయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



యాదాద్రి వార్త మిర్రర్ : రాజపేట మండలం పాముకుంటా గ్రామం,మధిర కషాగూడెం నుండి సుమారు 100మంది కాంగ్రెస్ పార్టీ లోకి టీపీసీసీ మేంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య. సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. బీర్ల అయిలయ్య పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.కషాగూడెం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ లోకి సముచిత స్థానం ఉంటుందని తెలిపారు.తెలంగాణ వచ్చిన ప్రభుత్వం 9సంవత్సరాల నుండి మన రాజపేట లో గాని నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ప్రజల వ్యతిరేకత ఆలేరు ఎమ్మెల్యే కు ఉండటం తో.. ఆలేరు లో ఒడిపోతున్నాం అనే సంకేతం రావటం తో అనేక రకాల ప్రలోభాలకు గురిచేస్తు,భయపెట్టి అనేక రకాలుగా కాంగ్రెస్ పార్టీ నాయకులను కొనుగోలు చేద్దామని అనుకుంటూన్నారని తెలిపారు.తప్పకుండా మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లోకి రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు పాండు,యువ నాయకుడు ఇంజ నరేష్,ఆధ్వర్యంలో చేరారు.

# ప్రైవేట్ స్కూల్లు కాలేజీల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు

**యాజమాన్యం ఇస్తున్నటువంటి తాయిలాలకు ఆశపడి స్కూళ్లను, కాలేజీలను పర్యవేక్షించని అధికారులు**

**పాలకూరి రవి గౌడ్**
**బిజెపి నల్గొండ జిల్లా మీడియా కన్వీనర్**

రంగారెడ్డి వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా లోని స్కూల్లో, కాలేజీలోచదువుతున్నటువంటి విద్యార్థులకు సరిపడా మరు గుదొడ్లు లేవు ఉన్నటువంటి మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి విద్యార్థులు తాగడానికి ఎక్కడ కూడా మంచినీటి వ్యవస్థ లేదు అని రవి గౌడ్ అన్నారు. బోధన విషయం లోకొస్తే సరైన అనుభవం ఉన్నటువంటి ఉపాధ్యాయులు లేరు కనీసం డిగ్రీ కూడా లేనటువంటి వ్యక్తులను ఉపాధ్యాయు లుగా నియమించుకొని కాలం వెళ్లదీస్తున్నారు విద్యార్థులకు మంచి బోధన అందక చదువులలో ఉత్తీర్ణత రాణించలేక పోతున్నారు వేలకు వేల రూపాయలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు కానీ సరైన భోదన లేదు, సరైన సౌకర్యాలు లేవు మరి నల్లగొండ జిల్లాకు చెందినటువంటి అదికారులు స్కూల్లను, కాలేజీలను ఎందుకు పర్యవేక్షించట్లేదని రవి గౌడ్ అధికారులను నిలదీశారు. వివిధ కల్చరల్ ప్రోగ్రామ్ ల పేరు మీద విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేయడం వలన తలిదండ్రుల మీద బారం పడుతుంది ,స్కూల్ లకు కాలేజీలకు సంబంధించినటువంటి ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజులు తీసుకుంటామని చెప్పేసి కొత్త నిబంధనలతో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను వేధిం పులకు గురి చేస్తున్నారు అని మరి స్కూల్ లలో కాలేజీలలో ఇలాంటి దురక్రమాలకు పాల్పడుతున్న ఈ జిల్లాకు సంబం ధించినటువంటి అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అని విద్యార్థుల తల్లిదండ్రులు అవేదన్ చెందుతున్నారు అని అన్నారు. ఈ చలి కాలంలో స్కూల్ లలో, కాలేజీలలో పరిశు భ్రత పాటించకపోవడంతో విద్యార్థులు వివిధ రోగాలకు గురవుతూన్నారు నల్లగొండలో ఉన్నటువంటి ప్రవేట్ స్కూల్లోనూ కాలేజీలను తనిఖీ చేసి ఆయా యజమానులపై చర్యలు తీసుకోవాలని పాలకూర రవి గౌడ్ అధికారులను డిమాండ్ చేశారు



# సగరులను బీసీఏలో చేర్చే వరకు పోరాటం

**రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు శేఖర్ సగర**



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణలో సగరులను బీసీ 'ఎ' లో చేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సగర సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం ఇచ్చోడలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన శేఖర్ సగర మాట్లాడుతూ అనాదిగా సగర జాతి అన్ని రంగాలలో వెనుకబాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా సగరుల బ్రతుకులు మారాయని, పేరుకు సగర క్షత్రియులము అయినప్పటికీ బిసి 'డి' లో కొనసాగుతున్న సగరులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాది అవకాశాలు లేక బ్రతుకులు అగమ్య గోచరంగా మారాయని అన్నారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక చేయూత లేకపోవడంతో ఈ సమాజంలో సగరులు అన్ని రంగాలలో వెనుకబాటుకు లోనయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సగరులను బీసీ 'డి' నుంచి బిసి 'ఎ' లోకి మార్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర సగర సంఘం ఉద్యమాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇతర బీసీ కులాలతో సమానంగా ప్రభుత్వం సగరులను నిర్మాణరంగ కార్మికులు గా గుర్తిస్తూ కులవృత్తినే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న సగరులకు ప్రోత్సాహకంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో 30 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇఎండిలు లేకుండా ప్రభుత్వ నిర్మాణ పనులను సగరులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల వయస్సు పైబడిన నిర్మాణరంగ కార్మికులైన సగరులను గుర్తించి పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా సగరులనంత ఏకం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం కోసం ఉద్యమిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మర్క సురేష్ సగర, స్థానిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుని ఉపాధ్యక్షులనీ సన్మానించిన జడ్పిటిసి దశరథ్ నాయక్



కడ్తాల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని హనుమాస్ పల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నుకున్న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులను గ్రామీణ అభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్, జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులుతో కలిసి సన్మానించారు. ఇటీవల హనుమాస్ పల్లి గ్రామంలో జరిగిన అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్షునిగా మహేష్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా మల్లేష్ ఎన్నికయ్యారు. అయితే ఈ రోజు కడ్తాల్ మండల కేంద్రంలోని జెడ్పిటిసి నివాసంలో అధ్యక్ష ఉపాధ్యక్షులను పూలమాలవేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, ఎంపీటీసీ గోపాల్ కృష్ణ శేఖర్ వార్డు సభ్యులు బిక్షపతి ప్రశ్న ఇర్షాద్ కస్నా అంజి శ్రీను నాయకులు పాల్గొన్నారు



## ఆదిలాబాద్ జిల్లా సగర సంఘం అడహాక్ కమిటీ ఏర్పాటు

**కమిటీ అధ్యక్షులు శంకర్ రాకేలే**

యాదాద్రి వార్త మిర్రర్ : ఆదిలాబాద్ జిల్లా సగర సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం ఇచ్చోడలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ పాల్గొని కమిటీ ఏర్పాటు చేశారు జిల్లా అడహాక్ కమిటీ ఆదిలాబాద్ జిల్లా సగర సంఘం అడహాక్ కమిటీ అధ్యక్షులు గా శంకర్ రాకెలె సగర, కో-కన్వీనర్ లుగా రఘునాథ్ హైతలే సగర, గోపీనాథ్ ఎగాడె సగర, శంకర్ మాధంశెట్టి సగర జిల్లా యువజన సంఘం జిల్లా యువజన సంఘం కన్వీనర్ గా శివాజీ రాకెలే సగర, కో-కన్వీనర్ లుగా కల్బుర్గి నాందేవ్ రాకలే, గణేష్ ఐనలే సగర, చందారావు బర్లేవాడ లు నియమితులయ్యారు. మహిళా సంఘం జిల్లా మహిళా అడహాక్ కమిటీ జిల్లా సగర మహిళా సంఘం కన్వీనర్ గా చింతల్ వాడి జయశ్రీ సగర, కో- కన్వీనర్లు గా రుక్మిణి బర్వేవాణి, లక్ష్మి అయినెలే లు నియమితులయ్యారు.

## మాంసం ఉత్పత్తుల్లో దిగుమతుల నుంచి ఎగుమతుల దిశగా తెలంగాణ అడుగులు

**కురుమ యువ చైతన్య జిల్లా కార్యదర్శి ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ : ప్రభుత్వం అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ పథకం అద్భుతాలు సృష్టిస్తుందని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ 2017లో ప్రారంభించిన ఈ పథకం గొల్ల కురుమల కులవృత్తికి పూర్వ వైభవాన్ని తీసుకురావడమే కాకుండా వారిని ఆర్థికంగా నిలబెడుతుంది అన్నారు దేశంలోనే అత్యధికంగా గొర్రెలు ఉన్న రాష్ట్రంగా మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ ఇది కేసీఆర్ గొప్పతనం అని తెలియజేశారు



## ఆత్మ కమిటీ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి హరీష్‌రావు

సిద్ధిపేట వార్త మిర్రర్ : కొండపాక మండల ఆత్మ కమిటీ డైరెక్టర్లు సున్నం భాస్కర్, లగిశెట్టి కనకయ్య, చెప్పాల చిరంజీవి, పాల శంకర్, మంతూరి రాములు, కనకయ్య, ఆరుట్ల కనకరాజు గార్లు సిద్ధిపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో లిమంత్రి హరీష్ రావునీ లి కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు నూతనంగా నియామకమైన ఆత్మ కమిటీ డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నూతన వ్యవసాయం పద్ధతులను గ్రామాల్లోకి తీసుకెళ్లి వ్యవసాయంలో అధిక లాభాలు పొందే విధంగా చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకొని ప్రభుత్వ అభివృద్ధి పథకాలను అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, ఎంపీటీసీల పురం రాష్ట్ర సభ్యులు దేవి రవీందర్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రాగల దుర్గయ్య, తో పాటు తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ రవీందర్, మంగోల్ సర్పంచ్ కిరణ్, దర్గా సర్పంచ్ శ్రీనివాస్, ఐలయ్య, గంగాధర్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోండి

రంగారెడ్డి, వార్త మిర్రర్, నవంబర్ 30 : పదేళ్ల వ్యవధి దాటిన ఆధార్ కార్డులను అప్ డేట్ చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ సూచించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆధార్ కార్డు అప్ డేట్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆధార్ కార్డు హోల్డర్లు మొబైల్ నెంబర్ , ఫింగర్ ప్రింట్ అప్ డేట్ చేసుకోకుంటే నేడే మీ సేవా కేంద్రాలను సంప్రదించండి.



## ఆలేరులో ఎమ్మెల్యేగా ఆయిలన్న ను గెలిపించుకుంటాం

**మైనారిటీ నాయకులు అబ్దుల్ చాంద్ పాషా**

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరులో ఆయిలన్న చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని అన్నారు ఆలేరు అభివృద్ధికై ఆలేరు ఎమ్మెల్యేగా ఆయిలన్నను గెలిపించుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మదర్ జాంగిర్ ఇసాక్ మారు భాష ఎండి మదర్ కరీం అలీ అస్లాం బాబు చిన్న జాంగిర్ కసిం జమాల్ అస్సాం హుస్సేన్ రజనీకాంత్ ఎండి బడే మియా తదితరులు పాల్గొన్నారు



## నూతన జడ్పీ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : నాగర్ కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఠాగూర్ బాలాజీ సింగ్ నాగర్ కర్నూల్ లో కలిసి శు భాకాంక్షలు తెలియజేయ చేసిన టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ రైతు సంఘం కన్వీనర్ రూపం వెంకట్ రెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, ఆమనగల్లు టిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్, ధర్మానాయక్ ,శత్రు నాయక్, బన్నే శేఖర్ ,సురమల్ల చెన్నయ్య ,బరిగెల రాములు, మహేష్ ,సుమన్ నాయక్, వినోద్ నాయక్ ,బర్క%శీ% గణేష్, వరికుప్పల చింటూ తదితరులు పాల్గొన్నారు



## మేడిగడ్డ తండాలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం

**జడ్పిటిసి అనురాధ పత్యా నాయక్. సర్పంచ్ అమర్ సింగ్**

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం మేడిగడ్డ గ్రామపంచాయతీ లో 1.45 రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను సర్పంచ్ అమర్ సింగ్ తో కలిసి ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ నేనావత్.అనురాధ పత్య నాయక్ ఈ కార్యక్రమంలో గడ్డమీద తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్, ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్ , వార్డు మెంబర్లు సునీత, జ్యోతి, పత్య, పాండు, శంకర్, గ్రామ నాయకులు తావుర్య నాయక్, అమంగల్ యూత్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్, పంచాయతీ సెక్రటరీ ఇందిరమ్మ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప సన్నిధిలో అయ్యప్ప స్వాములకు అన్నదానం: బిజెపి నేత ఉప్పల లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఉప్పల లింగస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని అయ్యప్ప స్వామి చరిత్రను నియమాలను ఆచరించాలని కోరారు యువతకు భక్తి భావాలను పెంపొందించాలని అన్నారు అనంతరం అన్నదాత ఉప్పల లింగస్వామిని అయ్యప్ప స్వాములు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గురు స్వామి ఆయిలయ్య క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఆలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టీపీసీసీ మెంబర్ బీర్ల అయిలయ్య. ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.అలాగే రాష్ట్రంలో పోడు భూముల సమస్యను పరిష్కరించాలని అలాగే ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు రైతుబంధు పథకం ఇస్తున్నాం దానితో రైతులు చాలా సంతోశంగా ఉన్నారని అంటున్నారు కానీ రైతుబంధు పథకం వందలు, వేల, ఏకరాలున్న ఈ రైతుబందు పథకం చాలా విధాలుగా సాయపడుతుందని అంతేకానీ నిజంగా వ్యవసాయం చేసుకునే 4,5,ఎకరాలు ఉన్న చిన్నా చితకా రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని ధరణి పోర్టల్ పెట్టి చాలా మందిని ఇబ్బందుల పాలు ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నాడు. రేపు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రైతులకు ఏక కాలంలో2లక్షల రూపాయల ఋణమాపి చేస్తుంది అర్హులందరికీ ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఏకకాలంలో తమ అకౌంట్లో వేస్తుందని అన్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన దీక్ష చేపట్టిన బీర్ల ఐలయ్య.రాష్ట్రంలో పోడు భూముల సమస్యను వెంటనే పరిష్కరించాలని, రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, ధరణి పోర్టల్ బాధితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూములు ఇవ్వాలని, రైతుబందు పథకం వల్ల నిజమైన రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీర్ల ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గతంలో వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రైతులకు ఏకకాలంలో ఋణమాపి చేసి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుపై సంతకం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనాని కాంగ్రెస్ పార్టీ అన్నారు.



## కళ్యాణ లక్ష్మీ, షాధిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని ఎంబీఏ గార్డెన్ లో తహసీల్దారి అధ్యక్షతన కళ్యాణ లక్ష్మీ మరియు షాధిముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రావడం జరిగింది. మొత్తం కడ్తాల్ మండలానికి 52 చెక్కులు రావడం జరిగింది అని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెప్పడం జరిగింది అలాగే కడ్తాల్ ఎంపీపీ కమ్లిమోత్య నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో మన ఆడబిడ్డ పెళ్లికి ఎంతో సహాయం చేసినట్టు అవుతుంది అని చెప్పారు ఈ యొక్క కార్యక్రమానికి జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ సింగిల్ విండో చైర్మెన్ గంప వెంకటేష్ గుప్తా, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ,రైతు సమన్వయ కమిటీ చైర్మన్ జోగు వీరయ్య కడ్తాల్ మండల సర్పంచులు ఎంపీటీసీలు, అధికారులు, లబ్ధిదారులు నాయకులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మాడుగుల వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రాని ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ పిఎసిఎస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి కలసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మా రెడ్డి సర్పంచ్ అంబాల జంగయ్య , మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పగడాల రవితేజ, మార్కెట్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్లు మార్కెట్ డైరెక్టర్ ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ రైతు సమన్వయ సమితి కమిటీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి: రాగిడి

ఉప్పల్,వార్త మిర్రర్,నవంబర్30:కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు.హబ్సిగూడ డివిజన్లోని రాగిడి లక్ష్మారెడ్డి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ దళిత విభాగం చైర్మన్ నగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వంజరి సంతోష్ సహకారంతో ఉప్పల్ దళిత విభాగం కాంగ్రెస్ పార్టీ చైర్మన్ హెచ్ఆర్ మోహన్ చేతుల మీదుగా ఉప్పల్ దళిత విభాగం కాంగ్రెస్ పార్టీ వైస్ చైర్మన్ గా కొడిదేటి నరేష్ కు నియామక పత్రం అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు, వాటి వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళితే కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమన్నారు. సాయిబాబా, కరిపె మల్లికార్జున్,భాను గౌడ్,చందు యాదవ్, ఎమ్సి చైర్మన్ షబ్బీర్,మహేందర్ రెడ్డి,శ్రావణ్, చర్చకాలనీ రాజు,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నిఘంటువు పుస్తకాలు పంపిణీ: ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

మాడుగుల వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం మాడుగుల మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ ఉన్నత పాఠశాలలో నిఘంటువు పుస్తకాలు పంపిని చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అనంతర%శీ% పాఠశాల, వసతిగృహంలోని సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోట గిరి యాదవ్, ఎంపీపీ పద్మా రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్, సర్పంచ్ జంగయ్య, టీఆర్ఎస్ పార్టీ మాడ్గుల మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్

### కాంగ్రెస్ నేత బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ : రాష్ట్రంలో పోడు భూముల సమస్యను పరిష్కరించాలని అలాగే ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు రైతుబంధు పథకం ఇస్తున్నాం దానితో రైతులు చాలా సంతోశంగా ఉన్నారని అంటున్నారు కానీ రైతుబంధు పథకం వందలు, వేల, ఏకరాలున్న ఈ రైతుబందు పథకం చాలా విధాలుగా సాయపడుతుందని అంతేకానీ నిజంగా వ్యవసాయం చేసుకునే 4,5,ఎకరాలు ఉన్న చిన్నా చితకా రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని ధరణి పోర్టల్ పెట్టి చాలా మందిని ఇబ్బందుల పాలు ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నాడు. రేపు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రైతులకు ఏక కాలంలో2లక్షల రూపాయల ఋణమాపి చేస్తుంది అర్హులందరికీ ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఏకకాలంలో తమ అకౌంట్లో వేస్తుందని అన్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : హైదరాబాద్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాడ్గుల్ మండలానికి చెందిన బట్టు లక్ష్మారెడ్డి కి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 56.000 రూపాయల చెక్కును ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల్ మాజీ సర్పంచ్. యాదయ్య. మైసయ్య. ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి.మరియు తదితరులు పాల్గొన్నారు



## ఏఐటియుసి రాష్ట్ర కమిటీ సభ్యునిగా సుతారి రాములు ఎన్నిక

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 30 : ఏఐటీయూసీ మూడవ రాష్ట్ర మహాసభలు యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు రోజుల అనంతరం ముగింపు సందర్భంగా 131 మందితో రాష్ట్ర కమిటీ ఏర్పడగా జగిత్యాల జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు సుతారి రాములు, కార్యదర్శి ఎండి ముక్రం, సాయి ఈశ్వరి, కొక్కుల శాంత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సభలో కనీస వేతనాల జీవోలను అమలు చేయాలని, స్కీమ్ వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఈపీఎఫ్ఓ నుండి కార్మికులు పొందే రిటైర్మెంట్ కనీస పెన్షన్ ఆరువేల రూపాయల కనీస పెన్షన్ పెంచాలని, బీడీ పరిశ్రమకు జీఎస్టీ రద్దు చేయాలని ,కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తీర్మానం చేశారు.



## 16 లక్షల విలువ గల 40 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 30 : పేద ప్రజలకు హాస్పిటల్ వైద్య సేవల ఖర్చుల భారాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం సీఎం సహాయ నిధి నుండి మంజూరైన కోరుట్ల దానికి సంబంధించిన 9 చెక్కులను మరియు కోరుట్ల పట్టణానికి సంబంధించిన 31 చెక్కులను మొత్తం 40 చెక్కులు, 16, లక్షల 80 వేల రూపాయల విలువ గల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల ఎంపీపీ తోట నారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, పిఎసిఎస్ చైర్మన్ భూమి రెడ్డి మరియు ఇతర కౌన్సిలర్లు సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు



## సౌత్ స్వరూప్‌నగర్‌లో రూ.72 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం

ఉప్పల్,వార్త మిర్రర్,నవంబర్30:ఉప్పల్ డివిజన్ లోని సౌత్ స్వరూప్ నగర్ లో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి,కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. సౌత్ స్వరూప్ నగర్ లో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రజితపరమేశ్వర్ రెడ్డి రూ.72 లక్షల నిధులను మంజూరు చేయించారు. బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి తో కలిసి కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు.వరద సమస్య ముప్పు నుంచి తప్పించేందుకు కాలనీలో నాలా వైపు ఫెన్సింగ్,రిటర్నింగ్ వాల్ ను సైతం నిర్మాణం చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకట్ రెడ్డి,తాటికొండ రమణ,బాకారం లక్ష్మణ్,బర్ల కృష్,కొంద్ర శీను,కార్తీక్,శివ,బసి రెడ్డి,నర్సి రెడ్డి,కుక్కల భాస్కర్ రెడ్డి,నంగీ సీను,రామ్ రెడ్డి, అంజయ్య, నర్సయ్య, హరి, బ్రహ్మయ్య,బుచ్చి రెడ్డి,నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌తో రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి సమావేశం



కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాల గురించి బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు, (కేటీఆర్) ను ప్రగతిభవన్లో తెరసా పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి కలిసి నియోజకవర్గం లోని పలు రకాల సమస్యలను పరిష్కరించడం కోసం అవసరమై అవసరమైన ప్రత్యేక నిధులను మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధిని ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అనంతరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతం క్షేత్రస్థాయిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని గోలి శ్రీనివాస్ రెడ్డి ని అభినందించారు ఇదేవిధంగా పార్టీ కోసం నిరంతరం శ్రమించే వారిని అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుంది అని అన్నారని రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు



## యువ నాయకుడు దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రశాంత్ జన్మదిన వేడుకలు

ఎల్లమ్మ బండ, వార్త మిర్రర్ నవంబర్ 30 : బుధవారం 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డ్రైవర్ ప్రశాంత్ జన్మదిన శుభసందర్భంగా ప్రశాంత్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆశీర్వాదం తీసుకొని అనంతరం యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రశాంత్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా చేశారు మరియు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు డివిజన్ నాయకులు ఈ కార్యక్రమంలో జాన్, రాములుగౌడ్, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, వాలి నాగేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



## దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారభించిన కౌన్సిలర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శంభీపూర్ కృష్ణ

దుండిగల్, వార్త మిర్రర్ నవంబర్ 30 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డు తండ-2లో రూ.25 లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్స్ తో వేయనున్న సీసీ రోడ్లు, తాగు నీటి పైప్ లైన్ పనులను కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ నేత శంభీపూర్ కృష్ణ, శంకర్ నాయక్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అమర్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, స్వామి నాయక్, రెడ్యానాయక్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, శాంత, టీఆర్ఎస్వీ నాయకులు ప్రవీణ్ నాయక్, స్థానిక ప్రజలు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.




## నియంతృత కుటుంబ పాలన విముక్తి కోసం ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలి

### బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావుగారు(మధ్యప్రదేశ్ బి.జె.పి ఇంచార్జ్),

యాదాద్రి వార్త మిర్రర్ : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బాలాజీ గార్డెన్స్ లో జరిగిన జిల్లా బిజెపి సమావేశానికి హాజరైన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి మురళీధర్ రావు ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , బి.జె.పి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ .వీరేందర్ గౌడ్ జాతీయ బి.సి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి గారు, రంగారెడ్డి జిల్లా బి.జె.పి అధ్యక్షులు నర్సింహా రెడ్డి నోముల దయానంద్ గార్ల తో కలిసి హాజరైన బి.జె.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ . పాల్గొన్నారు



## కార్పొరేటర్ బొంతు శ్రీదేవి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### నేతాజీ నగర్ చౌరస్తాలో అరవల ర్యాలీ

### బొంతు డౌన్ డౌన్ అంటూ నినాదాలు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్30: చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అరవలను తక్కువ చేసి మాట్లాడడం పట్ల నిరసిస్తూ నేతాజీ నగర్ చౌరస్తాలో అరవలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.కార్పొరేటర్ బొంతు శ్రీదేవి డౌన్ డౌన్,ఖబర్దార్ ఖబర్దార్ బొంతు శ్రీదేవి ఖబర్దార్ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.అరవలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తామంతా ఎవరి తెరువు పోమని, తమ తెరువు వస్తే వదిలిపెట్టమని హెచ్చరించారు.మీ రాజకీయాలకు మమ్మల్ని బలి చేయవద్దని,సమస్య ఏదైనా ఉంటే మీరు మీరు తెలుసుకోవాలన్నారు.తామంతా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తున్నామని, ఎన్నికల్లో మద్దతు తెలిపామని కొంతమంది అరవలు సైతం బొంతు రామ్మోహన్ కు మద్దతు పలికారు అన్న విషయం విస్మరించరాదు అన్నారు.కార్పొరేటర్ బొంత శ్రీదేవి బహిరంగ క్షపాపన చెప్పకపోతే ఈ విషయాన్ని రాష్ట్రస్థాయిలో కాకుండా ఢిల్లీ వరకు తీసుకెళ్తామని హెచ్చరించారు.ఆందోళన అనంతరం కుషాయిగూడ పోలీసులకు కార్పొరేటర్ పై ఫిర్యాదు చేశారు.



## బిసి రిజర్వేషన్లు పెంచాలని ధర్నా

### పెట్టి ఆంజనేయులు అసెంబ్లీ అధ్యక్షుడు డిఎస్పి పార్టీ

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లో బహుజన్ సమాజ్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం లో ధర్నా కార్యక్రమం బీసీ కులాల జనగణన మరియు రిజర్వేషన్ల పెంపు కొరకై బీసీ కులాల జనగణన చేయాలనీ ,అలాగే జనాబా పెరుగుదలకు అనుగుణంగా ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్ లు పెంచిన విధంగా తెలంగాణ లో కూడా పెంచాలని బహుజన్ సమాజ్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం. జరిగింది ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ పెంచాలని మద్దతు గా వచ్చిన బిసి సంఘలు జేఏసీ ఛైర్మన్ సధనందం గౌడ్, బిసి సబ్ ప్లాన్ మేకల రాజేందర్ ,పి గోపాల్ , కల్వకుర్తి అసెంబ్లీ ఇంచార్జ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఎట్టి ఆంజనేయులు కల్వకుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బండగళ్ళ చందు,కల్వకుర్తి కోశాధికారి నేరటి మల్లేష్, మరియు మండల కమిటీ,గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## బీఎస్పీ తోనే బహుజనులకు రాజ్యాధికారం

### మునుగోడు బిఎస్పి ఇంచార్జ్ శంకరాచారి



వార్త మిర్రర్ , యాదాద్రి : బహుజనులకు రాజ్యాధికారం రావాలన్న, అన్ని రంగాలలో వారి హక్కులు వారికి చెందాలన్న బి ఎస్ పి నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు బీసీ ప్రజలంతా మద్దతు తెలపాలని మునుగోడు నియోజకవర్గ బిఎస్ పి ఇంచార్జి ఆందోజు శంకరాచారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శంకరాచారి మాట్లాడుతూ విద్యా వ్యవస్థపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రైవేటు విద్యకు పరోక్షంగా సహకారం అందిస్తుందని అతి చిన్న సంక్షేమ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయలేని అసమర్థత తో తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు. బహుజన విద్యార్థుల అభివృద్ధిపై కుట్ర జరుగుతుందని సీటు మీద ఉన్న సోయి ప్రభుత్వ స్కూళ్ల మీద లేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాలనలో పుస్తకాలు, యూనిఫాం,ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ అన్ని అన్ని ఆలస్యమెనని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు ఉండవని మధ్యాహ్న భోజనం ఆగమ్యగొచరంగా మారిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల లో కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల పై ప్రైవేటు విద్య బారం పడుతుందన్నారు గొప్ప అభివృద్ధి, సంక్షేమం అని కేకలు పెట్టే రాజకీయ నాయకులకు బహుజన విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కరువైన పరిస్థితులు కనిపించడం లేదఅని ప్రశ్నించారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలన్న వారి హక్కులు వారికి చెందాలన్న బి ఎస్ పి తోటే సాధ్యం అని పేర్కొన్నారు. భోజనాల కోసం బహుజనుల కోసం తమ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న పోరాటాలకు కృషికి అందరూ మద్దతు తెలపాలని పేర్కొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ అధ్వర్యంలో బిసి రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ ధర్నా




కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి అసెంబ్లీ స్థాయిలో రాష్ట్ర కమిటీ ఆదేశాలకు మేరకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై కల్వకుర్తిలో ఎట్టి ఆంజనేయులు అధ్వర్యంలో ధర్నా చెయ్యడం జరిగింది కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఎట్టి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ దేశంలో గాని తెలంగాణ రాష్ట్రం లో గాని బిసి జనాభా లెక్కల ప్రకారం వారి జనాభా ఎక్కువ అయినా వారి కోసం బిసి గణన ఎందుకు చేయడం లేదు, బీసీ ఎస్టీ ఎస్సీ మైనారిటీ లను ఓట్లు అప్పుడు మాత్రమే వినియోగించుకుంటున్నారు.. అదేవిధంగా మా బిసిల కు రిజర్వేషన్ అమలు అయ్యే వరకు రాష్ట్రం మ్మొత్తం దర్నా లు బంద్ లు చెస్తాం అని పేర్కొన్నారు. బిసి సబ్ ప్లాన్ మేకల రాజేందర్ మాట్లాడుతూ ఈ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కూమర్ బహుజనుల కోసం పోరాడుతున్నారు మేము అంత మా మద్దతు ఇస్తాము అని తెలుపడం జరిగింది.52%ఉన్న బీసీ జనాభాకు 27 రిజర్వేషన్లా 52 % చేయాలి బీసీ క్రిమిలేయర్ విధానం ఎత్తివేయాలి హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేయాలి పేర్కొన్నారు అలాగే జేఏసీ ఛైర్మన్ సంధానం గౌడ్ మాట్లాడుతూ బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు, బహుజనులను ఓట్లు కోసం మాత్రమే వినియోగించు కుంటున్నారు అని పేర్కొన్నారు బిసి గోపాల్ మాట్లాడుతూ 8% ఉన్న అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు 52శాతం ఉన్న బీసీలకు 27శాతమా అని ప్రశ్నించారు.తక్షణమే రిజర్వేషన్లు పెంచాలన్నారు అసెంబ్లీ ఇంచార్జ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హైకోర్టు,సుప్రీంకోర్టులో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ లకు రిజర్వేషన్లు ఇవ్వాలని,బీసీ క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయలన్నారు.70 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్,బీజేపీ పార్టీలు బీసీల కులగణను ఎందుకు చేపట్టడం లేదన్నారు.1979లో ఏర్పాటైన మండల్ కమిషన్ సిఫార సులను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వాలు బీసీలపై కుట్ర పన్నాయని ఆరోపించారు కల్వకుర్తి నేరటి మల్లేష్ మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు పెంపు కోసం బీఎస్పీ చేస్తున్న ఉద్యమానికి అందరూ మద్దతుగా ఉంటాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేకల రాజేందర్,గోపాల్ జేపీసీ ఛైర్మన్ సదనందం గౌడ్, బీఎస్పీ నాయకులు, శ్రీనివాస్ యాదవ్,భరత్,సత్యం, బండగల్ల చందు,మల్లేష్,శ్రీశైలం,,మహేష్ రాజు,శ్రీను పాల్గొన్నారు



## 'సాయిలత మోడల్ హై స్కూల్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్

సూరారం, వార్త మిర్రర్ నవంబర్ 30 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం 129 డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 'సాయిలత మోడల్ హై స్కూల్'ను బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అర్చన, హెచ్ఎం జే.దయాకర్, రామేశ్వర్ రెడ్డి, మహేష్ కుమార్, వినోద్ కుమార్, భూపాల్ రెడ్డి, రవి కుమార్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, నందరెడ్డి, వర ప్రసాద్ మరియు స్థానిక డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు మధు మోహన్, ఫెరోజ్, ముకుంద రావు, అన్నూ, ప్రభుదాస్, సాజిద్, దాస్ తదితరులు పాల్గొన్నారు.



## దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారభించిన కౌన్సిలర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శంభీపూర్ కృష్ణ

దుండిగల్, వార్త మిర్రర్ నవంబర్ 30 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డు తండ-2లో రూ.25 లక్షల మున్సిపల్ జనరల్ ఫండ్స్ తో వేయనున్న సీసీ రోడ్లు, తాగు నీటి పైప్ లైన్ పనులను కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ నేత శంభీపూర్ కృష్ణ, శంకర్ నాయక్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు అమర్ సింగ్ నాయక్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, స్వామి నాయక్, రెడ్యానాయక్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, శాంత, టీఆర్ఎస్వీ నాయకులు ప్రవీణ్ నాయక్, స్థానిక ప్రజలు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పాఠశాల (గ్రాంట్) అకౌంట్స్ యాక్టివేషన్ పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

వార్త మిర్రర్ ప్రతినిధి. కోరుట్ల 30 : జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోరుట్ల నందు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాల్ మోడల్ స్కూల్ మరియు స్పెషల్ ఆఫీసర్ కేజీబీవీలకు ఏమనగా పి ఎఫ్ ఎం ఎస్(పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) పాఠశాల(గ్రాంట్) అకౌంట్ యాక్టివేషన్ మరియు ఖర్చు ప్రక్రియ పైన ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ లావాదేవీలను పి ఎఫ్ ఎం ఎస్ లాగిన్ నందు ఖాతాలు ఎలా ఆపరేట్ చేయాలి, పేమెంట్ ఏ విధంగా చేయాలి అని శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కంప్యూటర్ అపరేటర్ కె.రాజేశ్వర్,సి.ఆర్.పి లు పి.గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, కార్తిక్, జ్యోతి,మాన్విత మరియు ఉపాధ్యాయులు ఉన్నారు





## శ్రీ ధరణి టిఫిన్ సెంటర్ ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ & కార్పొరేటర్

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 30 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ ధరణి టిఫిన్ సెంటర్ ను బుధవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్ ను మరియు కార్పొరేటర్, సీనియర్ నాయకులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,యజమానులు మరియు వారి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి ఇండ్ల నిర్మాణం

### జడ్పిటిసి ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పాతకోట తండా గ్రామపంచాయతీ లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబానికి చెందిన 1) పాత్ల వత్ రంజ్యా నాయక్ తండ్రి పేరు రుప్లా నాయక్ యొక్కఇంటి ఫినిషింగ్ కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ అన్నగారు తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి చెందిన రంజ్యా కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తండా వాసులు తావుర్య నాయక్, రాజేష్ ,కిషన్ ధర్మ, సురేష్, రాజు ,శంకర్ తదితరులు పాలొన్నారు



## అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 30 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 191 ఎన్టీఆర్ నగర్ లో బుధవారం నర్సింహా నాయక్ స్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి , బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాయకులు రాము యాదవ్ ,యువ నాయకులు ఆనంద్ రెడ్డి,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షుడు కృష్ణ, అయ్యప్ప స్వాములు శ్రీనివాస్ రెడ్డి, మధు, నాగిరెడ్డి, సంపత్, శేఖర్ చిన్ను , శేఖర్, లక్ష్మ రెడ్డి, మురళి, నవీన్, మురళి, పెంచల్ రెడ్డి, పూర్ణ, రాజు, భక్తులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిలత మోడల్ హై స్కూల్ నూతన బిల్డింగ్ ప్రారంభించిన గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి



గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 30 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని సంజయ్ గాంధీనగర్ లో సాయిలత మోడల్ హై స్కూల్ నూతన బ్రాంచ్ బిల్డింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో రావుల వరప్రసాద్, ఎల్లేష్, భార్గవ,శ్రీపతి రెడ్డి, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామరంలో కబ్జాల కల్నాయక్

గాజులారామరం, వార్త మిర్రర్ నవంబర్ 30 : గాజులారామరం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్లో ని సర్వే నెంబర్ 329/1 సేవలాల్ గుడి పక్కన ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలు. యేదెచ్చగా ప్రభుత్వ భూమిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న కబ్జాదారులు .రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## హవ్వ... అంబేద్కర్ విగ్రహం పక్కనే కల్లు కాంపౌండా?

**పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలో అంబేద్కర్ భవన్ నిర్మించాలి**

**రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలం కబ్జా... కల్లు కాంపౌండ్ నిర్మాణం**

రంగారెడ్డి, వార్త మిర్రర్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పక్కనే కల్లు కాంపౌండ్ ఏర్పాటు చేయడం పట్ల మునగనూరు గ్రామస్తులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన మునగనూరు మాజీ సర్పంచ్ భర్త నక్క శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఈ కల్లు కాంపౌండ్ ను ఏర్పాటు చేశారు. అంబేద్కర్ విగ్రహం పక్కనే కల్లు కాంపౌండ్ ఉండడం... ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించడమేనని స్థానికులు, దళిత సంఘాల నేతలు మండిపడు తున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలోతొలుత గ్రామస్తులు, దళిత సంఘాల నేతలు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే, అంబేద్కర్ విగ్రహం పక్కనే ఉన్న ఎనిమిది వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని నక్క శ్రీనివాస్ గౌడ్ కబ్జా చేసి అక్కడ కల్లు కాంపౌండ్ ను ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలిపారు. కల్లు కాంపౌండ్ ఏర్పాటు చేయడంతో, అంబేద్కర్ విగ్రహం అపవిత్రమైందని స్థానిక దళిత సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి... ప్రభుత్వ స్థలాన్ని వెనక్కి తీసుకొని అంబేద్కర్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






## రైతు నిరసన దీక్షా, ర్యాలీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ టిపిసిసి నాయకులు కేతావత్ భీల్యా నాయక్

దేవరకొండ నవంబర్ 30 వార్త మిర్రర్ : రైతు నిరసన దీక్ష ర్యాలీ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా లో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్, పాల్గొన్నారు..ధరణిపోర్టల్, రుణమాఫీ,రైతు బీమా, రైతు బంధు,పొడుభూముల సమస్యలపై నిర్వహించిన దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్, మాట్లాడుతూ తెరాస నాయకుల పాలనలొ రైతు లకు తీవ్ర అన్యాయం జరిగిందని,పొడు భూముల విషయంలో చందంపేట,పిఏ పల్లి, నేరేడు గొమ్మా మండలాల్లో ని ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అలాగే ధరణిపోర్టల్ వచ్చిన తర్వాత ఎవరి భూమి ఎక్కడ వుందో తెలియదు అని వెంటనే ధోరణి పోర్టబుల్ ని రద్దు చేయాలని తేరాస పార్టీ నాయకులు కేవలం మాటలకే తప్ప అభివృద్ధి లొ సూన్యం అని తేలియజేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విరుచుకుపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జగన్ లాల్ నాయక్,కిషన్ నాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల అధ్యక్షులు , సర్పంచ్లు, ఎంపీటీసీ లు, యువజన కాంగ్రెస్, యన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేటలో అర్ధాంతరంగా ఆగిన డ్రైనేజీ పనులు

**సుందరీకరణ పనుల్లో పెద్ద ఎత్తున అవకతవకలు**

**అయినా హెచ్ఎండిఏ నుంచి నిధులు మంజూరు అంటూ టిఆర్ఎస్ నేతలు గొప్పలు**

**బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి**





బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అల్మాస్ గూడ గ్రామం నాల్గవ డివిజన్ కోమటి కుంట, పోచమ్మ కుంట సుందరీ కరణ పనులకు హెచ్ఎండిఏ నిధులు మంజూరయ్యాయని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అన్నారు. చెరువుల సుందరీకరణ పనుల కోసం హెచ్ఎండిఏ నుండి 4.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్టు కాలనీవాసులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకుడు సంరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గత రెండు సంవత్సరాల నుంచి సుందరీకరణ పేరిట కాల యాపన చేస్తూ, స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు మంజూరు చేసినట్టు ఇప్పటివరకు చెప్పారని గుర్తు చేశారన్నారు. ఇప్పటి వరకు ఎన్ని నిధులు కేటాయించారనే విషయాన్ని టీ ఆర్ ఎస్ పార్టీ కి చెందిన కార్పొరేటర్లు, అధికారులు స్పష్టత ఇవ్వడం లేదన్నారు. కోమటికుంట, పోచమ్మ కుంట చెరువుల సుందరీకరణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదని గత నాలుగు నెలల క్రితం తాను, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తల అంతా కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లిన విషయాన్ని నవారు మల్లారెడ్డి గుర్తు చేశారు. ఇంత వరకు టీ ఆర్ ఎస్ పార్టీ కి చెందిన కార్పొరేటర్లు, నాయకులు ఏ ఒక్కరూ ఈ విషయంపై స్పందించలేదన్నారు. హెచ్ఎండిఏ నుంచి 4.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు ఇప్పుడు సంరెడ్డి వెంకట్ రెడ్డి కొంత మంది కాలనీ వాసుల తో కలసి ఏ హోదాలో చెబుతున్నారని నవారు మల్లారెడ్డి ప్రశ్నించారు.. అప్పుడే నిధులు మంజూరు చేసినట్లు పనులు అయిపోయినట్టు కాలనీ ప్రజల తో కలిసి సంబరాలంటే నేరుగా హెచ్ఎండిఏ నిధులు మీ ఇంట్లోకి వచ్చాయన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నరసింహారెడ్డికి, కమీషనర్ కు తెలియ కుండా కార్పొరేషన్ అధికారులకు సంబంధం లేకుండా... హెచ్ఎండిఏ నుంచి నిధులు మంజూరయ్యాయని సంరెడ్డి వెంకట్ రెడ్డి ఎలా చెబుతున్నారో అర్థం కావడం లేదన్నారు. హెచ్ఎండిఏ నిధుల మంజూరి అన్నది సొంత ఇంటి వ్యవహారం లాగా ప్రెస్ మీట్ లో మాట్లాడటం సరైన విధానం కాదని నవారు మల్లారెడ్డి అన్నారు . 4 వ డివిజన్ లోనే అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. ట్రంక్ లైన్ పేరుతో చేపట్టిన నాలా పనులు మధురా పురి కాలనీ నుండి బోయాపల్లి ఎంక్లేవ్ మధ్యలోనే ఆగిపోయి స్థానిక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు . అలాగే శిర్డినగర్ కాకతీయ కాలనీకి వెళ్లే రోడ్ వివిధ మరమ్మతుల పేరుతో రెండు సంవత్సరాల నుండి మధ్యలోనే ఆగిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంకా ఇదే డివిజన్ లో శేషాద్రి కాలని, కే బీ ఆర్ కాలని, సౌభాగ్య నగర్, రామిడి హిల్స్, వేంకటేశ్వర కాలని, బీ ఆర్ ఆర్ కాలని ,విశాఖ నగర్ కొంత భాగానికి సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేదన్నారు. అంతర్గత రోడ్లు లేక స్థానిక కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అవన్నీ వదిలేసి ఇప్పుడు ఇలాగ ప్రెస్ మీట్ లు పెట్టి టీ ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నేతలు అదేదో కోట్ల రూపాయలు వచ్చినట్టు పనులు అయిపోయినట్టు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హెచ్ఎండి నిధులు మంజూరు అయ్యాయని, పనులు పూర్తయ్యాయని సంబరలంటూ ప్రజల్ని మభ్య పెట్ట కుండా ఇప్పటి అయినా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సుందరీకరణ పేరుతో జరుగుతున్న పనులు ఎలాంటి అవక తవకలు అవినీతి లేకుండా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున తాము బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరుతున్నట్లు నవారు మల్లారెడ్డి తెలిపారు..

## నేడు మునుగోడు కు రానున్న మంత్రి కేటీఆర్

### ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ ఎమ్మెల్యే

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా నేడు మునుగోడు మండల కేంద్రంలో మంత్రుల సమీక్ష సమావేశం జరుగునున్నది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి వేముల ప్రశాంత్ రెడ్డి ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్లు హాజరుకానున్నారు వీరితోపాటు ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు జిల్లా పరిషత్తు చైర్మన్లు అధికారులు హాజరై నియోజకవర్గ సమగ్రాభివృద్ధి పై నివేదిక తయారు చేయనున్నారు సమావేశం నిర్వహించనున్న మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు అనంతరం ఎమ్మెల్యే కూసుకుంట్ల చండూర్ రోడ్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ పనులను పరిశీలించారు ఎమ్మెల్యే వెంట ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏరుకొండ శ్రీనివాస్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఈద శరత్ బాబు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రావిరాల కుమారస్వామి సింగారం సర్పంచ్ గుర్రాల పరమేశం తదితరులు ఉన్నారు



# ధరణి పోర్టల్ రద్దు చేయాలి

**కాంగ్రెస్ పార్టీ పేదలకు భూములు ఇస్తే... టిఆర్ఎస్ పార్టీ లాక్కుంటుంది**

**బడంగ్ పేట మేయర్ పారిజాత నరసింహారెడ్డి**



రంగా రెడ్డి, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మహేశ్వరం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ధరణి పోర్టల్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కువినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి, మహేశ్వరం మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ దళితులకు, పేదలకు శాపంగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భూములు పేద ప్రజలకు పంచిపెడితే టీఆర్ ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో బలవంతంగా భూములు లాక్కోవడం జరుగుతుందని అన్నారు. అలా వీలు కానీ భూమిని ధరణిలో చేర్చకుండా వేధింపులకు గురి చేస్తుందని అన్నారు. తెలంగాణలో దాదాపు ప్రతి ఒక్కరూ ధరణిలో ఇబ్బందులు పాలయ్యారని, కొత్త పాసు పుస్తకాల పేరుతో ఉన్న భూమిని లాగేసుకునే ప్రయత్నమే ధరణి అని అటువంటి ధరణి పోర్టల్ ని రద్దుచేసి పాత విధానం లోనే రైతులకు ఇబ్బందులు లేని పరిస్థితి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ తరుపున చేస్తున్న ఈ పోరాటంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని అన్నారు. ప్రజలకు ఎనలేని సేవలు అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, పేద ప్రజల ఆరోగ్యం పట్ల, విద్య పట్ల బాధ్యత తీసుకొని ఎన్నో విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి, నాయకులు దేపా భాస్కర్ రెడ్డి, బంగారి బాబు, రాణాప్రతాప్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మనోహర్, బాలు నాయక్, మహిళ అధ్యకురాలు అమృత నాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి, తుక్కుగుడా అధ్యక్షుడు జంపన్న యాదవ్, జల్ పల్లి ఉపాధ్యక్షుడు అబ్దుల్ భారీ, నియోజకవర్గ నాయకులు మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఢిల్లీ శ్రీధర్, పాండు రంగా రెడ్డి, సాధక్, పులి గౌడ్, సుధాకర్ గౌడ్, యాదయ్య గౌడ్, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌తో పరిష్కారం కాని భూ సమస్యలు

**నిషేధిత జాబితాలో వేలాది ఎకరాల భూములు**

**కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు మరిన్ని సమస్యలు**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి**

రంగారెడ్డి, వార్త మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గంలి మహేశ్వరం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధరణి పోర్టల్ రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో లిమహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ 2017లో ప్రారంభమైన ధరణి పోర్టల్‌తో నేటి వరకు రైతుల భూ పరిష్కారాలు పూర్తి కాలేదని విమర్శించారు. సమస్య పరిష్కారం కోసం మీ సేవ కేంద్రాల ద్వారా ఎకరాకు రూ.2500 వసూలు చేసి, పరిష్కరించకుండానే రిజెక్టు చేస్తున్నారని ఆరోపించారు. పేర్లు, విస్తీర్ణం తప్పులను సరి చేయడం లేదన్నారు. నిషేధిత జాబితాలో చెప్పలేనన్ని ఎకరాలను ఉంచారని పేర్కొన్నారు . ఎవరికీ ఉపయోగ పడని ధరణిని రద్దు చేసి, మాన్యువల్‌గానే రికార్డులను నిర్వహించాలని కోరారు.. ధరణి పోర్టల్‌ను నిర్వహించడంలో ప్రైవేట్ కంపెనీల ప్రమేయాన్ని కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని అన్నారు. ఈ పద్ధతి భూ యాజమాన్యాన్ని ప్రమాదంలో పడేస్తోందని ఆరోపిస్తూ, పోర్టల్‌ను ఉపయోగించడాన్ని నిలిపివేయాలని దేప భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు..

**జడ్చర్ల లోను...**

టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్ల మండల కేంద్రంలో ధరణీ పోర్టల్ ను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా



కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ధరణి పోర్టల్ రద్దు చేయాలని కోరుతూ తాసిల్దార్ కు వినతి పత్రం పోగ్రామ్ కోఆర్డినేటర్ లిదేప భాస్కర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038



## మాజీ సీఎల్పీ నాయకులు జానారెడ్డి తో కలిసి అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి

గాజులరామారం, వార్త మిర్రర్ నవంబర్ 30 : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో డౌన్ పార్క్ హిల్ కాలనీ లో శ్రీ ముత్యాలమ్మ తల్లి మందిరంలో దుర్గాప్రసాద్ కనే స్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎల్పీ నాయకులు జానా రెడ్డి, కలిసి అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న గాజులరామారం 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ( గురు స్వామి ) మరియు నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, నాగార్జునసాగర్ మున్సిపల్ చైర్మన్ శరత్ అనుష రెడ్డి ఈ కార్యక్రమంలో స్వాములు ఏళ్లేష్ భార్గవ్ సంపత్ వాసు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ రూరల్ జిల్లా కార్యవర్గ సమావేశం

### హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బీజేపీ బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గండిమైసమ్మలోని వేదిక ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా టీఆర్ఎస్ నాయకుల అరాచకాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎనిమిదేళ్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అనేక ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతుంటే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే చోద్యం చూస్తున్నారని, ఎమ్మెల్యే కనుసన్నల్లోనే కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా ఇంచార్జ్ నరేందర్, రాష్ట్ర కార్యదర్శి కె.మాధవి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేష్, పార్లమెంట్ కోకన్వీనర్ రాజు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాము గౌడ్, నాయకులు రాజి రెడ్డి, మల్లేష్ యాదవ్, జనార్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా, మున్సిపల్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయా నిధి ఎల్ఓసీ అందజేసిన నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 30 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో పనిచేసే రహమత్ నగర్ ఖైరతాబాద్ కి చెందిన వినయ్ భవాని శివకుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో సహకరించాలని నరసింహారావు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని వేడుకున్నారు. స్పందించిన ఎమ్మెల్సీ ప్రభుత్వం తరఫున వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎల్ఓసి మంజూరు చేయించారు. ఈ మేరకు నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,కార్పొరేటర్లు బాలాజీ నాయక్, సురేష్ రెడ్డి బుధవారం వినయ్ కు రూ. 3,50 లక్షల ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు. సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్,నాయకులు సాయి ముదిరాజ్, రాము,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, యువకులు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.




## జోర్రిగల యాదమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె కుమార్తె సులువ భవాని అపరంజి చారిటబుల్ ట్రస్ట్ వారికి 50 కేజీల బియ్యం అందజేత

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 30 : నల్గొండకు చెందిన జోర్రిగల యాదమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆమె కుమార్తె సులువ భవాని హుజూర్ నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ నందు ప్రతిరోజు మధ్యాహ్న భోజనాన్ని వృద్ధులకు వికలాంగులకు అన్నము అని




వచ్చిన వారికి లేదనుకుంటా అందిస్తున్న అపరంజి చారిటబుల్ ట్రస్ట్ వారికి 50 కేజీల బియ్యాన్ని సులువ చందు నాగలక్ష్మి దంపతుల చేతుల మీదుగా అందజేసివారి స్వహస్తాలతో అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. 5000 వేల రూపాయల విలువైన పుస్తకాలు గ్రంథాలయానికి అందించిన భవాని, జోర్రిగల గోపాల్. నల్లగొండ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 5000 వేల రూపాయల విలువైన పుస్తకాలు భవాని, జోర్రిగల గోపాల్ చేతుల మీదుగా గ్రంథాలయ అధికారులకు అందజేయడం జరిగింది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేంత వరకు రైతు పోరుబాట ఆగదు

### సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు, వార్త మిర్రర్ నవంబర్ 30 : టిపిసిసి ఆదేశాల మేరకు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రైతుల పక్షాన లిరైతు పోరుబాట నిరసన దీక్ష నిర్వహించి, తహసీల్దారుకి వినతి పత్రం అందజేసిన మెదక్ పార్లమెంట్ ఇంఛార్జ్ గాలి అనిల్ కుమార్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, ఈ రైతు పోరు బాటలో కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రైతు రుణమాఫీని ఒకే దఫాగా వెంటనే అమలు చేయాలి. ధరణి పోర్టల్ లో ఉన్న సాంకేతిక సమస్యలను గుర్తించి, తెలంగాణ రైతాంగం పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలి. ప్రస్తుత సీజన్లో పండిన ధాన్యాన్ని సరైన సమయంలో సేకరణ చేయాలి. తరుగు, తేమ శాతం పేరుతో దోపిడీకి గురవుతున్న రైతాంగాన్ని కాపాడాలి. రాష్ట్ర ప్రభుత్వం, రైస్ మిల్లర్ల మధ్య నలిగిపోతున్న రైతులను వెంటనే ఆదుకోవాలి. యాసంగి సీజన్ మొదలవుతున్నా ఇంతవరకు రైతులకు రైతుబంధు పథకాన్ని వర్తింప చేయలేదు. వెంటనే రైతుల ఖాతాలలో రైతుబంధు మొత్తాన్ని జమ చేయాలి. రైతు బంధు డబ్బులు బ్యాంకులలో జమ అయిన వెంటనే బ్యాంకులు రైతుల ఎకౌంట్లు సీజ్ చేసి వారికి బ్యాంకుల్లో ఉన్న అప్పులకు జమ చేస్తున్నారు. అందువలన రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు సకాలంలో ఆదేశాలు ఇచ్చి రైతుబంధు మొత్తాన్ని రైతులు తీసుకునేలా బ్యాంకర్లను ఒప్పించాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని గతంలోనే ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని రైతు సోదరులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి అధికారంలోకి తీసుకురావాలి. ఇప్పటికైనా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం,



రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకుని రైతులను అప్పుల పాలు కాకుండా ,ఆత్మహత్యలకు ప్రేరేపించకుండా తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని కాపాడాలి ఈ రైతు పోరుబాటలో పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని మండలాల, మున్సిపల్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మరియు కె ఎస్ జి యువసేన సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# శ్రీ వాగ్దేవి హైస్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

### వివిధ హోదాలలో అలరించిన విద్యార్థులు

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 30 : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ నందు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవవేడుకలు నిర్వహించగా విద్యార్థులు విద్యాశాఖ మంత్రి గా– ఎంపీ గా పి– రోహిత్ రెడ్డి, ఎమ్మెల్యే గా యోగిస్వర్, కలెక్టర్ – ప్రీతం, డి ఈ ఓ– శరత్ ఎం ఈ ఓ– సహజ శ్రీ, కరస్పాండెంట్ గా – సాయి రిషిక్, ప్రిన్సిపాల్– శ్రీ చరణ్ గా ఉపాధ్యాయినీ



ఉపాధ్యాయులుగా షేక్ ఆమేనా సమ్రీన్,వన్నిక, యోగిత స్నేహిత ఆరుషి ఉమామహేష్,శ్రీజన్ తదితరులు తోటి విద్యార్థుల కు విద్యాబోధన గావించారు ఈ కార్యక్రమంలో శ్రీ వాగ్దేవి హై స్కూల్కరస్పాండెంట్ –జాల జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ – నిడిగొండ గంగాధర్ లు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం వేడుకలలో విద్యార్థులు పాల్గొని ప్రతిరోజు వారి చూసే వ్యక్తుల వేషధారణలో వారే కనబడి సంకల్పంతో విద్యాబోధన గావించడం వారి ఎదుగుదలకు వారి



ఉన్నత స్థితికి దోహదపడుతుందన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు ఈ కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయులు నాగలక్ష్మి, స్వాతంత్ర , శ్వేత, రుక్సాన, కళ్యాణి, గృహ లక్ష్మి, సునీత, ఉపేంద్ర, ఇంద్రజ,హరిష, పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్‌ని రద్దు చేయాలని, రుణమాఫీని చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ధర్నా

### హుజూర్ నగర్ ఆర్డిఓ కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్ శ్రేణులు



వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా నవంబర్ 30 : హుజూర్ నగర్ డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ధర్నా చేసి నిరసన తెలియజేసి డి ఏ ఓ కమలాకర్ కి మెమరాండం అందజేశారుఈ సందర్భంగా రాష్ట్ర ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాములు శివారెడ్డి పి.సి.సి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కాస్తాల శ్రవణ్ కుమార్, గరిడేపల్లి,మేళ్లచెరువు చింతలపాలెం, మఠంపల్లి మండల అధ్యక్షులు, వర్కింగ్ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, భూక్య మంజు నాయక్, నంది రెడ్డి ఇంద్రారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాచి మంచి గిరిబాబు, పట్టణ రైతు సంఘం అధ్యక్షులు పులిచింతల అంజిరెడ్డి ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాల అయినా కె.సి.ఆర్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూపుతుందని ఎలక్షన్ లో ఇచ్చినటువంటి వాగ్దానం లక్ష రూపాయల రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందని రైతులకు లాభం చేకూరుస్తుందని తీసుకొచ్చినటువంటి ధరణి పోర్టల్ ప్రతి చిన్న కారు రైతుకు అనేక సమస్యలు కొనితెచ్చిపెడుతుందని ధరణి పోర్టల్ ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ లో రైతులకు ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాలకు పంట నష్టపరిహారం అందించడం లేదని, రైతుబంధు చిన్న కారు రైతుల కన్నా బడా భూసాములకే మేలు జరుగుతుందన్నారు. పట్టణ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు యడవల్లి వీరబాబు, జక్కుల మల్లయ్య, గొట్టేముక్కుల రాములు, ఎంపీటీసీ సభ్యులు బాల్దూరి సందీప్, మచ్చ వెంకటేశ్వర్లు, పరమేష్, మున్సిపల్ కౌన్సిలర్ కోతిసంపత్ రెడ్డి, కాల్వపల్లి తండా సర్పంచ్ సక్రు నాయక్, జిల్లా కార్యదర్శి చాందిమియా, మహిళా నాయకురాలు ఇంటి అచ్చమ్మ, బొప్పనిలక్ష్మి, మఠంపల్లి మండల మైనార్టీ నాయకులు నాగులు మీరా, ఐ ఎన్ టి యు సి నాయకులు బెల్లంకొండ గురవయ్య గౌడ్, మేళ్లచెరువు ముక్కంటి, చింతకాయల రాము, కస్తాల రవీందర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు అంజనపల్లి సుదర్శన్, హుజూర్నగర్ వార్డు కమిటీల అధ్యక్షులు ముషం సత్యనారాయణ, సమ్మెట సుబ్బరాజు,కంకణాల పుల్లయ్య, ఇట్టి మల్ల బెంజిమెన్, పోతుల జ్ఞానయ్య, దాసరి పున్నయ్య, బంటు సైదులు, దొంతగాని జగన్, తేప్పని ఎలమంద, షేక్ ఫరీద్,కందుకూరి రాము,గడ్డం అంజి, ఎక్స్ ఎం.పీ పీ ఇరిగాల లక్ష్మీ రామకృష్ణారెడ్డి, రైతు సంఘం నాయకులు.. భోగాల పిచ్చిరెడ్డి, వల్లపు దాసు దుర్గయ్య గౌడ్, రౌతు అంతయ్య,అన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఏ. గోవిందరెడ్డి, ఎం. వెంకటేశ్వర్ రెడ్డి, జినిగల వెంకటేశ్వర్లు, పి.పుల్లారెడ్డి, ఏ. చిన్నపురెడ్డి,జి వెంకటేశ్వర్లు,రవీందర్, కుక్కడపు వీరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులకు మంత్రి ఆప్యాయత పలకరింపు

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని నూతనంగా నిర్మించిన క్రీడా ప్రాంతంలో పోలీస్ మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల్ని ఆప్యాయతతో పలకరించి పాలు గుడ్లు అందజేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రా రెడ్డి ప్రభుత్వ ఉద్యోగాల



కోసం పోటీపడుతున్న అందరికీ మీకు అన్ని విధాల సహకరిస్తామని ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న మహిళా సోదరీమణులు షార్ట్ ఫుట్ పరిశీలించిన మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాల దిశగా ముందుకెళ్తున్నామని ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ వచ్చింది అంటే ప్రైవేట్ ఇన్స్టిట్యూషన్ వైపు పరిగెత్తేవారు కానీ ముఖ్యమంత్రి ప్రతి నియోజకవర్గంలో ఒక కోచింగ్ సెంటర్ ను ప్రభుత్వమే ఏర్పాటు చేసి వారికి అన్ని విధాల ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించేలా వాళ్లకు ఉచితంగా శిక్షణ ఇప్పించవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశించడంతో మీ అందరికీ జిల్లా గ్రంథాలయంలో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది అదే కాకుండా మీకు సంబంధించిన ప్రతి పుస్తకాన్ని కూడా అందుబాటులో ఉంచడం జరిగింది అని తెలిపారు ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా తెలిపారు



## ఓయ్ రజినీకాంత్ వెబ్ సిరీస్ టీజర్‌ను ఆవిష్కరించిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్లో ఓయ్ రజినీకాంత్ వెబ్ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం ఓయ్ రజినీకాంత్ వెబ్ సిరీస్ టీజర్ ను టిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నాగరాజు కోక దర్శకుడిగా నటుడిగా రూపొందించిన ఓయ్ రజినీకాంత్ వెబ్ సిరీస్ ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు భవిష్యత్తులో నాగరాజు కోక ఆధ్వర్యంలో మరిన్ని వెబ్ సిరీస్ లు షార్ట్ ఫిలిమ్స్ రూపొందించాలని సూచించారు. అనంతరం ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పండాల రాజశేఖర్ గౌడ్ ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు మన్నది వెంకటేష్ కుంచం శేఖర్ సాంకేతిక నిపుణులు హరిబాబు మణికంఠ రసూల్ మహేందర్ గౌడ్ రవి సహదేవులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తెరాసా సరుర్‌నగర్ అధ్యక్షునికి సన్మానం

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : మహేశ్వరం నియొజకవర్గం లో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సరూర్‌నగర్ డివిజన్ నూతన అధ్యక్షులు గా బొయిని మహేందర్ యాదవ్ నియమించిన సందర్భంగా సినియర్ ఉద్యమ నాయకులు మారగోని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సరుర్ నగర్ లొని విజయ రామాలయం లో పూల మాలలు వేసి శాల్వతో సత్కరించింది మహేందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో గురు స్వామి యకయ్య మహేశ్వరం నియొజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎడ్ల శివ గౌడ్ ,యుత్ నాయకులు శ్రీ శైలం రజక సుధాకర్ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు





## బయోడీసీల్ విషవాయువుని ఆపేయండని వినతి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : బయోడీసీల్ విషవాయువు ను ఆపేయండని మండల కేంద్రంలో బయో డీజిల్ కంపెనీ యాజమాన్యానికి వినతి పత్రాన్ని అఖిల పక్షం ఆధ్వర్యంలో ఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ వస్తున్నటువంటి వ్యర్థ వాయువుల వల్ల గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని వివరించారు. బయో డీజిల్ కంపెనీకి వెళ్లి తక్షణమే ఈ కంపెనీ నుండి విషవాయులు వెలువడకుండా చర్యలు తీసుకోవాలని బయో డీజిల్ ఏజీఎం శ్రీనివాసరావుని 15 రోజులలో ఎలాంటి వ్యర్థ వాయువులు రాకుండా చేస్తామని మరల బయో డీజిల్ కంపెనీ నుండి గ్రామ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చూస్తామన్నారు. బయోడీసీల్ యాజమాన్యం హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘుల నాయకులు అఖిలపక్ష నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఉప్పల లింగస్వామి,సురపల్లి శివాజీ, చిలువేరు అంజయ్య, పల్లా మల్లారెడ్డి,ఉప్పరగోని సంజీవ, రాసాల వెంకటేశం, బైకని నరేందర్, ఉప్పల నాగరాజు, సురపల్లి జోహార్,చిలువేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## అంగన్ వాడి భవనానికి శంఖుస్థాపన

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : కస్తూరి ఫౌండేషన్ సహకారంతో నారాయణపురం మండలం గుడి మల్కాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అంగన్ వాడి భవనాన్నీ గ్రామ సర్పంచ్ శ్రీమతి మన్నే పుష్పాలత-చిత్రసేనా రెడ్డి శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి,అంగన్ వాడి టీచర్ వరలక్ష్మి,వార్డు సభ్యులు వీరమల్ల శోభ,గాదె రోజా, కొండూరి లింగస్వామి,గ్రామ పెద్దలు ఏనుగు బుచ్చి రెడ్డి, ఉడుగు నాగరాజు గౌడ్,శివ, రామకృష్ణ,రమేష్ పాల్గొన్నారు.



## కొత్తగూడెంలో వికలాంగులకు ఆర్టీసీ బస్సు పాస్ మేళా

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీలోని వికలాంగులకు టి.ఎస్ ఆర్టిసి నల్లగొండ డిపో వారి ఆధ్వర్యంలో బస్ పాస్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామంలో ఉన్న వికలాంగులకు సంబంధించిన సదరన్ సర్టిఫికెట్లతో బస్సు మేళాకు విచ్చేసి తమ యొక్క అప్లికేషన్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది పాపయ్య గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ కల్పిస్తున్నటువంటి రాయితీ బస్సు పాసులను పొంది సద్వినియోగపరుచుకోవాలని అలాగే ఆర్టీసీని ఆదరించి ఆర్టీసీలో బస్సులలో సురక్షిత ప్రయాణం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గణం నరసింహ కురుమ, గ్రామపంచాయతీ అంగన్వాడీ టీచర్ వసంత, గ్రామస్తులు దోనూరి చంద్రశేఖర్ రెడ్డి, కోడూరి రాములు, ఘనం కృష్ణరాజు, చెరుకుపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతానికి ఆవు దూడ మృతి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో మహ్మదాబాద్ గ్రామ పంచాయతీ దుబ్బాల గ్రామంలో కడారి నరసింహ కు చెందిన ఆవు దూడ విద్యుత్ ఘాతానికి మృతి చెందింది రోజువారీగా ఆవు దూడలను పొలం దగ్గరికి తీసుకెళ్తూ ఉన్న సమయంలో రోడ్డు పక్కనే ప్రమాదానికి పొంచి ఉన్న కరెంటు ట్రాన్సుఫార్మర్ తగిలి మృతి చెందడం జరిగింది. ఇలాంటి ట్రాన్స్ఫార్మ్మలు వల్ల పశువులకే కాకుండా మనుషులకు కూడా ప్రమాదం పొంచి ఉందని అక్కడ ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే విద్యుత్ శాఖ వారు దానికి ప్రమాదానికి ఎవరు గురి కాకుండా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.




## ఏబీవీపీ 41వ
## రాష్ట్ర మహాసభల గోడపత్రికలు ఆవిష్కరణ

దేవరకొండ నవంబర్ 30 వార్తా మిర్రర్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 9,10, 11న జగిత్యాలలో జరగబోయే ఏబీవీపీ 41 వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్త అఖిల్ మాట్లాడుతూ విద్యార్థులను జాతీయవాదులుగా తీర్చిదిద్దే ఏకైక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఏబీవీపీ కాబట్టి అందరు కూడా ఈ యొక్క రాష్ట్ర మహాసభల్లో పాల్గొని రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాల్సిందిగా వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి గోపీచంద్ ఉప కార్యదర్శి మధు కార్తీక్ శివ సోహెల్ ఈశ్వర్ అనిల్ శివ తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత
### గిరిజనుల ఆరాధ్యదైవం తులసీదాస్ మహరాజ్
### తులసీదాస్ మహరాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే,రవీంద్ర కుమార్

నేరేడు గొమ్ము నవంబర్ 30 వార్త మిర్రర్ : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం నేరడుగొమ్ము మండలం బుగ్గ తండాలో తులసీదాస్ మహరాజ్ దేవాలయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గిరిజనుల ఆరాధ్యదైవం తులసీదాస్ మహరాజ్ అని ఆయన అన్నారు.నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్,జడ్పీటీసీ కేతవత్ బాలు,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకసాని తిరపతయ్య,వైస్ ఎంపీపీ అరేకంటి రాములు,ఎంపీటీసీ వంకునవత్ బిక్కు నాయక్,పల్స వెంకటయ్య,కేతవత్ రవీందర్,బైరెడ్డి కొండల్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ, యస్.కె.బషీర్,దూడ బావోజి,చెన్న నాయక్,రాజు,తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లాలో జనసంద్రమైన యువసమ్మేళనం

**నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితి ఆధ్వర్యంలో యువ సమ్మేళనం**

**మూడు వేలమంది యువతీ, యువకులతో నిండిన సభా వేదిక అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : జనగామ జిల్లా కేంద్రంలోని సాయిరామ్ కన్వెన్షన్ హాల్ వేదికగా నైజాం విముక్త స్వాతంత్ర్య అమృతోత్సవ సమితీ ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా యువ సమ్మేళనం నిర్వహిం చారు. ఈ సమ్మేళనానికి ముఖ్య వక్తులుగా తెలంగాణ రాష్ట్ర సహ ప్రాంత ప్రచారక్ కల్పగురి ప్రభుకుమార్ ఇతిహాస సంకల్పన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి, రచయిత, వక్త ముదిగొండ ఇందు శేఖర్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి పాల్గొనగా ప్రధాన కార్యదర్శి ప్రముఖ రచయిత డాక్టర్ మోహనకృష్ణ భార్గవ తనదైన శైలిలో వ్యాఖ్యానం తో అలరించారు. సాంప్రదాయ కూచిపూడి నృత్యంతో కార్యక్రమాన్ని ఆరంభించగా జ్యోతి ప్రజ్వలన వందేమాతర గేయాలాపన వయక్తిక్ గీత్ లతో సాగిన సభలో వక్త ఇందుశేఖర్ జీ పదునైన ప్రసంగంతో సభలో పాల్గొన్న యువతలో చైతన్యాన్ని నింపారు కనుమరుగవుతున్న నిజమైన నైజాం విముక్త పోరాట చరిత్ర వెలుగులోకి రావాలన్నారు మాట్లాడుతూ నైజాం విముక్త పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులు అమరులు వారి చరిత్రలను అమరుల త్యాగాలను కీర్తించారు జనగామ పరిసర ప్రాంతాలలో నైజాం పోరాటాల్లో జరిగిన ముఖ్య సంఘటనలను యువతకు చేరవేసారు. వీర బైరాన్ పల్లి నెత్తుటి గాథ కడవెండి దొడ్డి కొమురయ్య నల్ల నర్సింహ్ములు పాలకుర్తి చాకలి ఐలమ్మ వంటి మహనీయుల ఉద్యమ చరిత్ర స్ఫూర్తివంతమైన విషయాలను తెలిపారు. నిజాం నవాబులు, రజాకార్ల దాష్టికాలను ప్రజలపై జరిగిన దోపిడీ అకృత్యాలను మహిళలపై జరిగిన అఘాయిత్యాలను కన్నీటి చరిత్రను తెలిపారు. సుదీర్ఘ ప్రసంగంలో వాస్తవిక చరిత్ర పాఠ్యపుస్తకాల్లో లిఖిం చబడాలని కోరారు. ప్రభు కుమార్ మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో యువత పాత్రని తెలుపుతూ అమ రుల త్యాగాల ద్వారా యువత స్ఫూర్తి పొందవలసిన అంశాలను బోధించారు. సంస్కృతిపై జరుగుతున్న దాడులను నిలవరించుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే విధంగా కుల మత వర్గ జాతీ భేదాలను విడనాడి దేశ అభివృద్ధి కోసం ముందడుగు వేయాలన్నారు సాహిత్య సంపదని సంస్కృతిని కాపాడుకోవలసిన బాధ్యత యువతపై ఉన్నదని అన్నారు. మానసిక, శారీరక వికసానికి చైతన్యానికి యువత కృషిచేయాలన్నారు అసలైన నిజాం విముక్త పోరాట చరిత్ర సమాజానికి తెలిసేలా యువత ఇంటింటి జన జాగరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ విభాగ్ సహ కార్యావహ మేక బాలసిద్ధయ్య, ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు గాదె చంద్రశేఖర్ రావు, అయిలా సోమనర్సింహ్మాచారి కార్యదర్శులు రమావత్ దేశురాథోడ్ మాస రాజు నాయిని ఎల్లారెడ్డి తదితర ఉత్సవ సమితి సభ్యులు సమన్వయ కర్తలు జనగామ జిల్లాలోని అన్ని మండలాల నుండి విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొనగా కోశాధికారి కృష్ణజీవన్ బజాజ్ వందన సమర్పణ చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించారు.



## హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములకు బియ్యం వితరణ చేసిన కొత్త మనోహర్

రంగారెడ్డి రూరల్.. వార్తా మిర్రర్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మున్సిపాల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ లో నివాసం ఉంటు హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములకు మహేశ్వరం నియోజకవర్గం తెరాస కంటేస్టెడ్ ఎమ్మెల్యే కొత్త మనోహర్ రెడ్డి బియ్యం వితరణ చేయడం జరిగింది.ఈ కార్యకరంలో హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## అయ్యప్ప స్వామూలకు అన్నదాన పోషకులుగా ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రం లోని మణికంఠ సన్నిధానం అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామూలకు అన్నదాన పోషకాల దాతగా ఉప్పల లింగస్వామి కార్యక్రమం నిర్వహించి స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఉప్పల లింగస్వామి ని ఆలయ స్వాములు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మహనీయుడు అంబేద్కర్ విగ్రహం చుట్టూ గ్రిల్స్
### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 30 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లిలో 15రోజుల కిందట పర్యటించిన ఐక్యత చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేం దర్ రెడ్డి రాజ్యాంగ నిర్మాత మహనీయుడు డాక్టర్ భీమ్ రాం అంబేద్కర్ విగ్రహం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేస్తాం అని చెప్పడం జరిగింది ఇచ్చిన మాట ప్రకారం పనిని పూర్తి చేయడం జరిగింది ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని గ్రామస్థులు ఆయన సేవల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ యాదవ్. జగన్. తదితరులు పాల్గొన్నారు

## అన్న మాటకు తీర్చాడికి వస్తున్న కేటీఆర్ కి స్వాగతం
### టిఆర్ఎస్ వై గ్రామ ప్రధాన కార్యదర్శి కొండ నవీన్‌గౌడ్



మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని. మునుగోడు నియోజకవర్గంలో కల్వకుంట్ల తారక రామారావు మునుగోడు నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా వారికి స్వాగతం పలుకుతున్నామని సంస్థాన్ నారాయణపురం టిఆర్ఎస్ వై గ్రామ ప్రధాన కార్యదర్శి కొండ నవీన్ గౌడ్ అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసమే మునుగోడు కు వస్తున్నాడని పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చడానికి రాముడు లాంటి రామారావు మునుగోడు గడ్డమీద అడుగుపెడుతున్నాడని తెలిపారు. ప్రజలకు మాట ఇచ్చి ప్రజల్లోకి మళ్ళీ వచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇవ్వడానికి వస్తున్న ఆయనను ఘన స్వాగతం పలకాలని మునుగోడు ప్రజలందరినీ కోరారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేంత వరకు రైతు పోరుబాట ఆగదు
### టీపీసీసీ ప్రతినిది కోలన్ హన్మంత్‌రెడ్డి



కుత్బుల్లాపూర్, వార్త మిర్రర్ నవంబర్ 30 : టిపిసిసి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రైతుల పక్షాన రైతు పోరుబాట నిరసన దీక్ష నిర్వహించి, తహసీల్దారుకి వినతి పత్రం అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు టీపీసీసీ ప్రతినిది కోలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రైతు రుణమాఫీని ఒకే దఫాగా వెంటనే అమలు చేయాలి , ధరణి పోర్టల్ లో ఉన్న సాంకేతిక సమస్యలను గుర్తించి, తెలంగాణ రైతాంగం పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలి, ప్రస్తుత సీజన్లో పండిన ధాన్యాన్ని సరైన సమయంలో సేకరణ చేయాలి తరుగు, తేమ శాతం పేరుతో దోపిడీకి గురవుతున్న రైతాంగాన్ని కాపాడాలి, రాష్ట్ర ప్రభుత్వం, రైస్ మిల్లర్ల మధ్య నలిగిపోతున్న రైతులను వెంటనే ఆదుకోవాలి, యాసంగి సీజన్ మొదలవుతున్నా ఇంతవరకు రైతులకు రైతుబంధు పథకాన్ని వర్తింప చేయలేదు, వెంటనే రైతుల ఖాతాలలో రైతుబంధు మొత్తాన్ని జమ చేయాలి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని గతంలోనే ఎఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని రైతు సోదరులందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించి అధికారంలోకి తీసుకురావాలి, ఇప్పటికైనా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకుని రైతులను అప్పుల పాలు కాకుండా ,ఆత్మహత్యలకు ప్రేరేపించకుండా తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని కాపాడాలి అని డిమాండ్ చేశారు. ఈ రైతు పోరుబాటలో, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ఆలిండియా దళిత సేన అధ్యక్షులు ఆవిజె జేమ్స్, టీపీసీసీ సెక్రటరీ సువారి శ్రీనివాస్, అమర్ బాబు ,పందరి రావు ,నర్సారెడ్డి బల్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి ,సంతోష్ ముదిరాజ్ ,గణేష్,వేణుకుమార్, జెస్సీ పాల్,జాకీర్ ,గొల్ల జాన్ ,శ్రీశైలం యాదవ్ ,అంజద్,సంపంగి వెంకటేష్,నయీమ్ పాషా ,ఖలీమ్ ,సంగ రెడ్డి కాంగ్రెస్ సేవాదళ్ వాసు ,ప్రకాష్ మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల, మున్సిపల్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మరియు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేశారు.

## ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించిన విద్యార్థి



మునుగోడు.వార్త మిర్రర్ : మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన నకిరేకంటి పూజిత ఎంబిబిఎస్ లో ఫ్రీ సీటు సాధించింది నీట్ లో ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ ఫ్రీ సీట్ దక్కించుకుంది. రెండవ విడత కౌన్సిలింగ్ లో హైదరాబాద్ మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. కృషి పట్టుదలతో మెడికల్ సీటు సాధించిన పూజితను అధ్యాపకులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు



## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి

నిజాంపేట్, వార్త మిర్రర్ నవంబర్ 30 : బుధవారం నిజాంపేట్ లోని వెంకటరాయ నగర్ లో రామారావ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.